## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:203 | మంగళవారం ఫిబ్రవరి 17, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## అన్నదాతలకు ఏఐ, అగ్రిటెక్ సేవలు అత్యద్భుతం



- వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన బిల్ గేట్స్
- సాగులో యాప్, డ్రోన్ల వినియోగం పరిశీలన
- సీఎం చంద్రబాబు, బిల్ గేట్స్‌కు రైతుల స్వాగతం
- ఏఐ ద్వారా పంట తెగుళ్ల గుర్తింపు ప్రక్రియ పరిశీలన

వ్యవసాయ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న సాంకేతిక వినియోగం, ఏఐ ఆధారిత రైతు సేవలను గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి స్వయంగా పరిశీలించారు. ఉండవల్లి కరకట్ట సమీపంలోని వ్యవసాయ క్షేత్రాన్ని సోమవారం సందర్శించిన గేట్స్‌కు రైతుల్లో సాంకేతిక వినియోగాన్ని పెంచే కార్యక్రమాలపై వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు వివరించారు. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో దిగుబడి పెంపు, సాగు ఖర్చు తగ్గింపుపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను తెలిపారు. రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు రైతు సేవా కేంద్రాల్లో అనలిటిక్స్, మానిటరింగ్ డాష్‌బోర్డులు వినియోగిస్తున్నామని వెల్లడించారు.

2లో

# నేటినుంచి హైటెక్స్ వేదికగా బయో ఏషియా సదస్సు

**రెండ్రోజుల పాటు జరుగనున్న అంతర్జాతీయ సదస్సు**
**సదస్సును ప్రారంభించనున్న సిఎం రేవంత్ రెడ్డి**



తెలంగాణ ప్రభుత్వం ప్రపంచ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 23వ బయో ఏషియా 2026 అంతర్జాతీయ సదస్సు ఫిబ్రవరి 17 మంగళవారం నుండి భాగ్యనగరంలో అట్టహాసంగా ప్రారంభం కానుంది. హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా రెండు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సును రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ ఏడాది సదస్సును 'టెక్‌బయో అన్‌లీష్డ్ ఏఐ, ఆటోమేషన్, జీవశాస్త్ర రంగంలో వస్తున్న విప్లవాత్మక పరిణామాలు' అనే ప్రధాన ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఆటోమేషన్ వంటివి లైఫ్ సైన్సెస్ , హెల్త్‌కేర్ రంగాలను ఎలా ప్రభావితం చేస్తున్నాయనే అంశాలపై ఈ సదస్సులో లోతైన చర్చలు జరగనున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా అంతర్జాతీయ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి, అనంతరం సదస్సును ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

ఈ సదస్సులో పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో పాటు అంతర్జాతీయ స్థాయి నిపుణులు పాల్గొంటారు. పెన్సిల్వేనియా యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసన్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ బ్రూస్ ఎల్ లెవిన్, అమెజాన్ చీఫ్ సైంటిఫిక్ ఆఫీసర్ డాక్టర్ హోవర్డ్ వై చాంగ్ పాల్గొననున్నారు. వీరితో పాటు 50కి పైగా దేశాల నుండి సుమారు 4,000 మంది ప్రతినిధులు, శాస్త్రవేత్తలు , ఫార్మా దిగ్గజాలు ఈ వేదికపై తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు.రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో లైఫ్ సైన్సెస్ రంగానికి సంబంధించిన అనేక కీలక అంశాలతో పాటు నెక్ట్స్ జనరేషన్ బయోలాజిక్స్.. ఔషధ తయారీలో వస్తున్న నూతన మార్పులు. ఏఐ / డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్.. డేటా అనలిటిక్స్ , ఏఐ సాయంతో రోగ నిర్ధారణ, చికిత్స. తెలంగాణ రైజింగ్ 2047.. 2047 నాటికి తెలంగాణను వరల్డ్-క్లాస్ లైఫ్ సైన్సెస్ ఎకోసిస్టమ్‌గా మార్చే రోడ్‌మ్యాప్.

2లో

## ఏఐ సమ్మిట్..భారత్ వేగవంతమైన వృద్ధికి నిదర్శనం: ప్రధాని మోదీ



దేశ రాజధాని ఢిల్లీలోని భారత్ మండపంలో ఏఐ ఇంపాక్ట్ సమిట్ ను నిర్వహిస్తుండడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తంచేశారు. ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో పాల్గొనాల్సిందిగా ప్రపంచ దేశాలకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రపంచ దేశాలకు భారత యువత ప్రతిభ, సామర్థ్యం తెలుస్తాయని.. ప్రపంచ అభివృద్ధిలో భారత్ తన సహకారాన్ని మరింత పెంచుకునేందుకు ముందడుగు వేస్తోందన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో భారత్ వేగంగా వృద్ధి చెందుతుందనడానికి ఈ కార్యక్రమం నిదర్శనమన్నారు.

2లో

## పెళ్లికి ముందే లైంగిక సంబంధంలోకి ఎలా వెళ్తారో?: సుప్రీంకోర్టు



2లో

పెళ్లికి ముందు శారీరక సంబంధాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఓ అత్యాచార కేసు విచారణ సందర్భంగా జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం మాట్లాడుతూ.. ఓ బంధాన్ని ఏర్పరచుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఓ వ్యక్తి గురించి పూర్తి వివరాలు తెలియకుండా పెళ్లికి ముందే లైంగిక సంబంధంలోకి ఎలా వెళ్తారని ప్రశ్నించింది.

## రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై బిల్ గేట్స్ ప్రశంసలు


- అమరావతిలో పర్యటించిన గేట్స్ ఫౌండేషన్ చైర్మన్
- హలో ఫ్రెండ్ అంటూ చంద్రబాబును పలకరించిన గేట్స్
- సాంకేతిక పాలన, అమరావతి ప్రణాళికలపై కితాబు
- డ్రోన్ల వినియోగం, ఏఐ వైద్య సేవలపై హర్షం



గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ అమరావతి పర్యటన ఆసక్తికరంగా సాగింది. గన్నవరం విమానాశ్రయంలో మంత్రులు ఆయనకు స్వాగతం పలకగా, సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆత్మీయంగా ఆహ్వానించారు. కారు దిగుతూనే "హలో ఫ్రెండ్, హౌ ఆర్ యూ" అంటూ గేట్స్ ముఖ్యమంత్రిని అప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం, ఇతర కేబినెట్ మంత్రులను చంద్రబాబు ఆయనకు పరిచయం చేశారు.

2లో

## మున్సిపల్ ఛైర్మన్ల ఎన్నిక.. 84 చోట్ల కాంగ్రెస్.. 17 స్థానాల్లో బీఆర్ఎస్




2లో

హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా 105 మున్సిపాలిటీల్లో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియ పూర్తయింది. మరో 11 మున్సిపాలిటీల్లో ఛైర్మన్ల ఎన్నిక వాయిదా పడింది. ఎన్నిక జరిగిన 105 మున్సిపాలిటీల్లో 84 కాంగ్రెస్ కైవసం చేసుకోగా.. 17 బీఆర్ఎస్ చేజిక్కించుకుంది.

## 18న మే నెల శ్రీవారి ఆర్జిత సేవల టికెట్ల విడుదల



2లో

తిరుమల: భక్తుల సౌకర్యార్థం 2026 మే నెలకు సంబంధించిన శ్రీవారి ఆర్జిత సేవలు (సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవ) టికెట్లకు సంబంధించి ఎలక్ట్రానిక్ డిప్‌లో పేర్ల నమోదు ఈ నెల 18న ఉదయం 10 గంటలకు తితిదే ఆన్‌లైన్‌లో ప్రారంభం కానుంది.



## సిఎం చంద్రబాబుతో తుమ్మల భేటీ

### ఐదూళ్లపై మంత్రి అభ్యర్థన

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం అమరావతిలో సమావేశం అయ్యారు. ఈభేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా పునర్విభజనలో ఆంధ్రాలో కలిసిన 5 గ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపడానికి సహకరించాలని మంత్రి తుమ్మల కోరారు. తిరుమలలో తెలంగాణకి 5 ఎకరాల స్థలం కేటాయించాలని సీఎం చంద్రబాబుని తుమ్మల కోరారు. ఖమ్మంలో టీటీడీ దేవస్థానం నిర్మాణానికి సహకరించాలని సీఎం చంద్రబాబును మంత్రి తుమ్మల కోరారు. ఖమ్మం జిల్లా పెద్దవాగు మరమ్మత్తుల కోసం అయ్యే ఖర్చులో 85శాతం నిధులను విడుదల చేయాలని అభ్యర్థించారు. అదేవిధంగా సత్తుపల్లి, కొవ్వూరు రైల్వేలైన్, పెనుబల్లి, అమరావతి రైల్వేలైన్ నిర్మాణానికి కృషి చేయాలని విన్నవించారు. భద్రాచలం ముంపు బారిన పడకుండా నిర్మించిన కరకట్టకి సంబంధించి.. ఏపీలో కలిసిన భాగానికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని మంత్రి తుమ్మల కోరారు.

# 26న నెల్లూరు మేయర్ ఎన్నిక

**ఎపి ఎన్నికల కమిషన్ ఉత్తర్వులుఎపి ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు**

నెల్లూరు, ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్ ఎన్నికలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నెల 26వ తేదీన ఉదయం 11 గంటలకు ఎన్నిక నిర్వహించాల్సిందిగా జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. నెల్లూరు మేయర్ విషయంలో అన్యాయం జరుగుతోందంటూ మాజీ మేయర్ స్రవంతి భర్త జయవర్ధన్ ఆందోళనలు చేపట్టారు. అయితే జయవర్ధన్ ఆరోపణలను టీడీపీ నేతలు ఖండించారు. వైసీపీ ప్రోత్సాహంతోనే తమపై విషప్రచారం సాగించారని టీడీపీ నేతలు ఆరోపించారు. ఎన్నికల కమిషన్ పరిధిలోని అంశాన్ని కూటమి ప్రభుత్వానికి ఆపాదిస్తూ ప్రచారాలు చేశారన్నారు. మున్సిపల్ కార్పొరేషన్‌లో తమకేసంఖ్యా బలం అత్యధికంగా ఉందని టీడీపీ నేతలు పేర్కొన్నారు. కాగా, నెల్లూరు మేయర్ పదవికి దేవరకొండ శ్రీలతని టీడీపీ ఎంపిక చేసిన విషయం తెలిసిందే.




## నిజామాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: ఉత్తమ్‌కుమార్ రెడ్డి



నిజామాబాద్: నిజామాబాద్ నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. అందుకోసం నిధులు ప్రత్యేక కేటాయించనున్నట్లు చెప్పారు. నిజామాబాద్‌లో ఎంఐఎంతో కలిసి కాంగ్రెస్ మేయర్ పీఠాన్ని దక్కించుకున్న సంగతి తెలిసిందే. మేయర్‌గా ఉమారాణి, డిప్యూటీ మేయర్‌గా సల్మా తహసీన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. రహదారులు, అభివృద్ధి విషయంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వబోతోందని చెప్పారు. తెలంగాణలో నిజామాబాద్ ఓ గొప్ప నగరంగా అభివృద్ధి చెందాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు కృషి చేస్తుందని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు.

# క్రీడలు యువతకు మానసిక ఉల్లాసం కలిగిస్తాయి అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 17**
కూకట్పల్లి హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మ దినోత్సవం సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు సమిష్టిగా బాలానగర్ డివిజన్‌లో నిర్వహిస్తున్న మాధవరం కృష్ణారావు క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మొదటి బాల్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతకు మానసిక ఉల్లాసం కలిగిస్తాయని అన్నారు బి ఆర్ యస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం కార్పొరేటర్ లు అన్ని డివిజన్ ల నుండి 10 టీం లతో క్రికెట్ మ్యాచులు నిర్వహించడం వలన కార్యకర్తలలో స్నేహపూరిత వాతావరణం నెలకొంటుంది అని అన్నారు.

# 19 వ వార్డు కౌన్సిలర్ గా ప్రమాణస్వీకారం చేసిన చిదిరాల అరుణ జ్ఞానేశ్వర్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 16**
మహబూబాబాద్ మున్సిపాలిటీ 19వ వార్డు కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారం చేసిన చిద్దిరాల అరుణ జ్ఞానేశ్వర్ నేడు మున్సిపల్ కౌన్సిలర్ హాల్లో ప్రభుత్వ మున్సిపల్ నిబంధనల ప్రకారం మున్సిపల్ కౌన్సిలర్ చిదిరాల అరుణ జ్ఞానేశ్వర్
ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగింది అనంతరం చిదిరాల అరుణ జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరపున విజయం సాధించిన నేను నా వెంట ఉండి నన్ను అనుక్షణం నడిపిస్తూ నా గెలుపుకు సహకరించిన వార్డు ప్రజలకు ప్రతి ఒకరికి పేరుపేరునా అభినందనలు తెలుపుతూ నాకు మీరిచ్చిన ఈ అవకాశం వార్డు ప్రతి గడపగడపకు ఏ కష్టం వచ్చినా నేను మీ ముందు ఉంటానని వార్డు సభ్యులకు అభినందనలు తెలిపినారు

# మున్సిపల్ వైస్ చైర్మన్ గా దనికుమార్ ఎంపికైనందుకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయ కమిటీ అభినందనలు .





**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్..**
మధిర మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన దని కుమార్‌కు పట్టణంలో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. కోన దనికుమార్ మున్సిపల్ పాలనలో ప్రజలకు మరింత చేరువగా ఉండి, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. దేవాలయ కమిటీ తరఫున అభినందనలు తెలియజేసి ఆయనకు విజయవంతమైన పదవీకాలం ఉండాలని ఆకాంక్షించారు. మధిర పట్టణ అభివృద్ధి, శుభ్రత, మౌలిక వసతుల మెరుగుదలలో వైస్ చైర్మన్ కీలక పాత్ర పోషించాలని కోరుతూ, దేవాలయ అభివృద్ధికి కూడా సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా దని కుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, పారదర్శక పాలనతో మధిర అభివృద్ధికి కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు.

# పెళ్లికి ముందే లైంగిక సంబంధంలోకి ఎలా వెళ్తారో?: సుప్రీంకోర్టు

మొదటిపేజీ తరువాయి
వివాహానికి ముందు శారీరకంగా కలవాల్సిన అవసరమేముందని జస్టిస్ బీవీ నాగరత్న బాధితురాలిని ప్రశ్నించారు. యువతులు కానీ, యువకులు కానీ వివాహానికి ముందు ఎవరూ ఎవరినీ నమ్మకూడదంటూ హితవు పలికారు.
"బహుశా మనం పాతకాలపు వాళ్లమే కావచ్చు... కానీ పెళ్లికి ముందు, ఒక అబ్బాయి, అమ్మాయి అపరిచితులు. వారి బంధం ఎంత బలంగా ఉన్నప్పటికీ.. వివాహానికి ముందు శారీరక సంబంధంలోకి ఎలా వెళ్లగలుగుతున్నారో అర్థం కావట్లేదు" అని జస్టిస్ బీవీ నాగరత్న వ్యాఖ్యానించారు. ఈ కేసు తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేస్తున్నట్లు వెల్లడించారు.
కేసు ఏమిటంటే?
ప్రాసిక్యూటర్ తెలిపిన వివరాల ప్రకారం.. 2022లో ఓ మ్యాట్రిమోని ద్వారా ఓ యువతికి ఓ యువకుడు పరిచయం అయ్యాడు. అనంతరం పెళ్లి చేసుకుంటానని నమ్మించి యువతిపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. కొంతకాలం తర్వాత అతడికి అప్పటికే రెండు వివాహాలు అయినట్లు తెలుసుకున్న యువతి ప్రశ్నించగా ప్రైవేటు వీడియోలు బయటపెడతానని బెదిరింపులకు పాల్పడ్డాడు. దీంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించగా..అత్యాచారం కేసు నమోదు చేశారు. ఈ కేసులో బెయిల్ కోరుతూ నిందితుడు వేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం పై వ్యాఖ్యలు చేసింది.

# మున్సిపల్ ఛైర్మన్ల ఎన్నిక.. 84 చోట్ల కాంగ్రెస్.. 17 స్థానాల్లో బీఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి
ఒక స్థానంలో భాజపా విజయం సాధించింది. మూడు చోట్ల స్వతంత్ర అభ్యర్థులు ఛైర్మన్లుగా ఎన్నికయ్యారు. మొత్తం 116 మున్సిపాలిటీలకు ఈ నెల 11న ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. ఫలితాల సమయానికి 90 స్థానాల్లో వివిధ పార్టీలు స్పష్టమైన మెజార్టీ కనబరచగా.. 36 స్థానాల్లో హంగ్ పరిస్థితి ఏర్పడింది. కాగా, వివిధ పార్టీల మధ్య పొత్తులు, స్వతంత్ర అభ్యర్థుల మద్దతుతో కొన్ని మున్సిపాలిటీల్లో ఛైర్ పర్సన్లు ఎన్నికయ్యారు.

# 18న మే నెల శ్రీవారి ఆర్జిత సేవల టికెట్ల విడుదల

మొదటిపేజీ తరువాయి
ఈ టికెట్లకు ఈ నెల 20న ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. అనంతరం డిప్‌లో ఎంపికచేస్తారు.
డిప్‌లో ఈ-టికెట్లు పొందిన వారు ఫిబ్రవరి 20 నుంచి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లిస్తే.. టికెట్లు మంజూరవుతాయి. 21న ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవా టికెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను మధ్యాహ్నం 3 గంటలకు తితిదే ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. 23న ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణ టోకెన్ల కోటాను విడుదల చేయనున్నారు.
23 ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శన టికెట్ల కోటా, మధ్యాహ్నం 3 గంటలకు వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, దివ్యాంగులకు ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శన టోకెన్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. 24 ఉదయం 10 గంటలకు ప్రత్యేక ప్రవేశదర్శనం రూ.300 టికెట్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. అదే రోజు.. మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలో అద్దె గదుల బుకింగ్ కోటాను విడుదల చేస్తారు.మే నెలకు సంబంధించిన శ్రీవారి సేవ, పరకామణి సేవ కోటాను ఈనెల 27న మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు. భక్తులు https://ttdevasthanams.ap.gov.in వెబ్‌సైట్‌లో మాత్రమే టికెట్లు బుక్ చేసుకోవాలని తితిదే అధికారులు సూచించారు.

# ఏఐ సమ్మిట్..భారత్ వేగవంతమైన వృద్ధికి నిదర్శనం: ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి
గ్లోబల్ సౌత్‌లో నిర్వహిస్తున్న ఈ మొదటి ప్రధాన అంతర్జాతీయ ఏఐ సమిట్ మన దేశంలో జరుగుతుండడం గర్వకారణమన్నారు."సర్వజన హితాయ, సర్వజన సుఖాయ" (అందరికీ సంక్షేమం, అందరికీ ఆనందం) అనే ఈ సదస్సు థీమ్‌పై మోదీ మాట్లాడుతూ.. ప్రపంచదేశాల పురోగతి కోసం కృత్రిమ మేధస్సును ఉపయోగించుకోవడంలో మన ఉమ్మడి నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుందన్నారు. ఈ సమిట్ వల్ల డిజిటల్ సదుపాయాల కల్పన, శక్తిమంతమైన స్టార్టప్‌ల ఏర్పాటు, అత్యాధునిక పరిశోధనలు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భారత్ బాధ్యత మరింత పెరగనుందన్నారు. ఇప్పటికే ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, పాలన వంటి అనేక రంగాల్లో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందన్నారు.

**కృత్రిమ మేధలో అగ్రస్థానం భారత్ లక్ష్యం!**
నేటినుంచి 20వ తేదీ వరకు దిల్లీలో జరగనున్న ఈ సదస్సుకు 45కు పైగా దేశాల ప్రతినిధులు హాజరుకానున్నారు. ఆయా దేశాలు తమ ఏఐ అజెండాలను నిర్వచించుకోనున్నాయి. మన ప్రతిభను ప్రదర్శించడం, డిజిటల్ పబ్లిక్ మౌలిక సదుపాయాలను విస్తరించడం, విస్తృతం అవుతున్న అంకుర సంస్థల ఎకోసిస్టమ్‌ను ప్రపంచానికి పరిచయం చేయడం ఈ సదస్సు ఉద్దేశం.

# నేటినుంచి హైటెక్స్ వేదికగా బయో ఏషియా సదస్సు


మొదటిపేజీ తరువాయి
ఆర్ / డీ (పరిశోధన).. గ్లోబల్ హెల్త్ ఇంపాక్ట్ , కొత్త వ్యాధుల చికిత్సకు అవసరమైన మౌలిక వసతులు వంటి వాటిపై చర్చాగోష్ఠులు నిర్వహించనున్నారు. ఈ సదస్సు ద్వారా హైదరాబాద్ నగరం ప్రపంచ లైఫ్ సైన్సెస్ మ్యాప్‌లో తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకోనుంది. లైఫ్ సైన్సెస్ రంగంలో సుమారు 9,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్, 175కి పైగా ప్రదర్శనకారులు ఈ సదస్సు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. దేశంలోనే అతిపెద్ద 'టెక్‌బయో' హబ్‌గా తెలంగాణను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ సదస్సు రూపుదిద్దుకుంది.

# రెండు మున్సిపల్ మేయర్ల ఎన్నిక వాయిదా

**నేడు నిర్వహిస్తామని ప్రకటించిన అధికారులు**

జహీరాబాద్, ఇంద్రేశం ఎన్నిక వాయిదా పడ్డాయి. ఇవాళ జరగాల్సిన ఎన్నికలకు అవసరమైన సంఖ్యలో కౌన్సిలర్లు హాజరుకాకపోవడంతో అధికారులు ఎన్నికలను నేటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. మంగళవారం ఉదయం 11 గంటలకు ఈ రెండు మున్సిపాలిటీల్లో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఇంద్రేశం మున్సిపాలిటీపై పట్టు సాధించేందుకు బీఆర్ఎస్ పార్టీ బీజేపీ సహకారం తీసుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అదే సమయంలో జహీరాబాద్ మున్సిపాలిటీలో స్వతంత్ర కౌన్సిలర్ల మద్దతుతో ఛైర్మన్ పీఠాన్ని దక్కించుకునేందుకు గులాబీ పార్టీ వ్యూహాలు రచిస్తోంది. మరోవైపు జహీరాబాద్‌లో స్వతంత్రులను తమ వైపు తిప్పుకొనేందుకు కాంగ్రెస్ పార్టీ కూడా చర్యలు చేపడుతోంది. ఈ పరిణామాలతో రెండు మున్సిపాలిటీల్లో రాజకీయ ఉత్కంఠ నెలకొంది. మంగళవారం జరిగే ఎన్నికల్లో ఏ పార్టీకి పీఠం దక్కుతుందనేది ఆసక్తికరంగా మారింది.

# ఆంధ్రప్రదేశ్ లో టెక్నాలజీ పాలన అద్భుతం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టెక్నాలజీతో అందిస్తున్న పాలన అద్భుతంగా ఉందని గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్ కొనియాడారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఉన్న రియల్ టైమ్ గవర్నెన్స్ కేంద్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి సందర్శించిన బిల్ గేట్స్, అక్కడ డిస్ ప్లే వాల్స్‌పై ప్రదర్శించిన ప్రజెంటేషన్లను పరిశీలించారు. ఆర్టీజీఎస్ ద్వారా పౌర సేవలను వేగంగా అందిస్తున్న తీరును చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలోని డేటా లేక్ వ్యవస్థ ద్వారా అన్ని ప్రభుత్వ విభాగాలను అనుసంధానించామని, తద్వారా వేగంగా నిర్ణయాలు తీసుకోగలుగుతున్నామని తెలిపారు. డేటా లేక్, అవేర్ 2.0, వాట్సాప్ గవర్నెన్స్, సంజీవని డిజిటల్ హెల్త్ రికార్డులు, అమరావతి రాజధాని అంశాలపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 921 రకాల పౌర సేవలను సులభతరం చేసి ప్రజల చేతుల్లోకి తీసుకెళ్లామని చంద్రబాబు వివరించారు. భూ రికార్డుల భద్రత గురించి బిల్ గేట్స్ అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ, బ్లాక్ చైన్ టెక్నాలజీతో రికార్డులను భద్రపరుస్తున్నామని, క్యూఆర్ కోడ్ వంటి ఫీచర్లతో పారదర్శకత పెంచామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పాలసీలపై ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్న తీరును గేట్స్ అడిగి తెలుసుకున్నారు. పన్నుల వసూళ్ల ప్రక్రియ అద్భుతంగా ఉందని వ్యాఖ్యానించిన గేట్స్, జీఎస్టీ అమలు తర్వాత ఈ విధానం మరింత సులభతరమైందని చంద్రబాబు వివరించారు.
గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పం, చిత్తూరు జిల్లాల్లో అమలు చేస్తున్న సంజీవని ప్రాజెక్టును గేట్స్ ఆసక్తిగా పరిశీలించారు. డిజిటల్ హెల్త్ రికార్డుల ద్వారా ప్రజల జీవనశైలి, ఆహారపు అలవాట్లపై సలహాలు ఇస్తున్నట్లు చంద్రబాబు వివరించారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వినియోగించి వైద్య సేవలు అందించే విధానం చాలా బాగుందని గేట్స్ ప్రశంసించారు. అల్ట్రా సౌండ్, స్కానింగ్ పరీక్షలు గర్భిణులకు తక్కువ వ్యయానికే అందుబాటులోకి వస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. అమరావతి రాజధాని నిర్మాణంలో 30 శాతం నీటి వనరులు, పచ్చదనానికి కేటాయించడంపై గ్రేట్ వర్క్ అంటూ కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేష్, సీఎస్ విజయానంద్, అధికారులు ధాత్రిరెడ్డి, మలికా గార్గ్, ప్రఖర్ జైన్, సౌరబ్ గౌర్ పాల్గొన్నారు.

# అన్నదాతలకు ఏఐ, అగ్రిటెక్ సేవలు అత్యద్భుతం

మొదటిపేజీ తరువాయి
ఈ సందర్భంగా మహిళా రైతులు మణి, అన్నపూర్ణ.. ఇటీవల ముఖ్యమంత్రి ప్రారంభించిన ఏపీఏఐఎంఎస్ రైతు యాప్ గురించి గేట్స్‌కు వివరించారు. ఈ యాప్ ద్వారా ఏ పంటలు పండించాలి, సాగునీటి నిర్వహణ, నేల స్వభావం, ధరలు, మార్కెట్ సమాచారం, పురుగు మందుల నియంత్రణ వంటి విషయాలు సులభంగా



తెలుసుకుంటున్నామని చెప్పారు. ఏఐ ద్వారా పంట తెగుళ్ల గుర్తింపు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, డ్రోన్ సేవలు పొంది పురుగు మందులను వినియోగిస్తున్న తీరును తెలిపారు. బిల్ గేట్స్ సమక్షంలోనే రైతులు ఏఐ టూల్ ఉపయోగించి, వ్యాధి సోకిన మొక్క ఫోటో తీసి అప్లోడ్ చేయగా.. ఏఐ ఆ వ్యాధిని గుర్తించి నివారణ సూచనలు అందించింది. అనంతరం డ్రోన్ ద్వారా పురుగు మందుల పిచికారీని స్వయంగా చూసిన బిల్ గేట్స్, రైతులకు ఏఐ-అగ్రి టెక్ సేవలు అత్యద్భుతంగా అందిస్తున్నారంటూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై బిల్ గేట్స్ ప్రశంసలు

మొదటిపేజీ తరువాయి
బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ లో తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రాశస్త్యాన్ని గేట్స్ కు ముఖ్యమంత్రి వివరించారు. అనంతరం ఆర్టీజీ సెంటర్ ను సందర్శించిన గేట్స్ కు, పాలనలో అడ్వాన్స్డ్ టెక్నాలజీని వినియోగిస్తున్న తీరును ఉదాహరణలతో సహా వివరించారు.
కుప్పంలో చేపట్టిన సంజీవని ప్రాజెక్టు పురోగతిని తెలుసుకున్న గేట్స్ "దట్స్ నైస్" అంటూ మెచ్చుకున్నారు. ఆరోగ్య రంగంలో ఏఐ వినియోగం, డేటా లేక్, వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలను సులభతరం చేయడాన్ని అభినందించారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు తక్కువ ధరకే అందిస్తే పేదలకు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. అమరావతి రాజధాని బ్లూ-గ్రీన్ కాన్సెప్ట్, ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్ ను పరిశీలించి "గ్రేట్ వర్క్" అని కొనియాడారు. రాజధానిలో గ్రీన్ ఎనర్జీ వినియోగంపై చంద్రబాబు వివరించారు. మంత్రులు, కార్యదర్శుల సమావేశంలో గతంలో హైదరాబాద్ కు మైక్రోసాఫ్ట్ రావడానికి దారితీసిన పరిస్థితులను వారు గుర్తు చేసుకున్నారు. మొదటి భేటీలోనే చంద్రబాబు విజనరీ ఆలోచనలను తాను గుర్తించానని గేట్స్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.
అనంతరం వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన బిల్ గేట్స్ బృందం సాగులో టెక్నాలజీని పరిశీలించింది. ఏపీ-ఏఐఎంఎస్ మొబైల్ యాప్ ద్వారా పంట తెగుళ్లను గుర్తించడం, డ్రోన్ ద్వారా మందుల పిచికారీ చేసే విధానాన్ని గేట్స్ ఆసక్తిగా తిలకించారు. ప్రకృతి సాగు ఉత్పత్తులను పరిశీలించి రైతులతో ముఖాముఖి చర్చించారు. ఈ సందర్భంగా రైతులు వండించిన స్థానిక వంటకాలను బిల్ గేట్స్ రుచి చూశారు. పర్యటన పొడవునా రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలపై నైస్, గుడ్, గ్రేట్ అంటూ గేట్స్ ప్రశంసలు కురిపించారు.

# శివరాత్రి - దేహ మనో శుద్ధి - స్వాస్థ్య రక్షణ.

**●డాక్టర్ మాధవి లత**

**జన సముద్రం న్యూస్ కోహెడ ఫిబ్రవరి 16: (కోహెడ ప్రసాదరావు)**



శివరాత్రి ఉపవాస దీక్ష ఆయుర్వేద శాస్త్ర రీత్యా దేహ మనో శుద్ధికి ఉపకరిస్తుందని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ మాధవి లత అన్నారు. శివరాత్రి, ఏకాదశి తదితర ఉపవాస దీక్షలు చేసేవారికి ఆమె చక్కటి సూచనలను అందించారు. శివరాత్రి సాధారణంగా మాఘ ఫాల్గుణ మాసాల్లో శిశిర ఋతువులోవస్తుందని అన్నారు. ప్రాచీన ఆయుర్వేద సిద్ధాంతరీత్యా ఈ కాలము మాసానుగుణంగా రుతువు అనుసారంగా కఫదోష సంచయం జరిగే కాలం కాబట్టి జీర్ణశక్తి మందగిస్తుందని, అలసట నిద్రమత్తు ఒళ్ళు బరువుగా ఉన్నట్టు అనిపిస్తుందని, శివరాత్రికి ఉండే ఉపవాసం ద్వారా కఫ నియంత్రణ జరిగి అగ్ని దీపన అయ్యి శరీర లాఘవత కలుగుతుందని వివరించారు. ఉపవాసం ద్వారా "లంగణం పరమౌషదం "శరీరానికి లఘుత్వం కలగడమే శరీరానికి ఒక ఉత్తమ ఔషధంగా పనిచేస్తుందని చెప్పారు. ఉపవాసం వల్ల ఆమం యొక్క తీవ్రత తగ్గి జీర్ణశక్తికి విశ్రాంతి లభించి వాత పిత్త సమతుల్యత కఫ నియంత్రణ జరిగి మనసుకు స్పష్టత పెరుగుతుందని వివరించారు. శివుడు యోగేశ్వరుడు కాబట్టి ఈరోజు రాత్రి ధ్యానం చేయడం ద్వారా మనసు సాత్విక స్థితిలోకి చేరుతుందని చెప్పారు. రాత్రి జాగరణ నాడీశుద్ధిని చేస్తుందని, ఆయుర్వేద రీత్యా రాత్రి 12 నుంచి మూడు గంటల కాలం వరకు వాతకాలం అని, ఆ సమయంలో చేసే ధ్యానం వల్ల నాడీశుద్ధిని, మనో నిగ్రహాన్ని, ప్రాణశక్తి, ఉత్తేజనాన్ని కలిగిస్తుందని స్పష్టం చేశారు. శివునికి అర్పించే మారేడు వృక్షం నుంచి సేకరించిన బిల్వపత్రం, కపవాదశమన గుణాలను కలిగి ఉండటం వలన దేహానికి దీపన శక్తిని వృద్ధి చెందించేదిగా, గ్రాహిగా జీర్ణశక్తికి తోడ్పడేదిగా ఉండి శరీరాన్ని శుద్ధి చేస్తుందని వివరించారు. దానిని సింబాలిక్ గ్గా శివునికి అర్పించడం గురించి అర్థం చేసుకోవచ్చునని అన్నారు. శివరాత్రి రోజున ఉపవాసంలో స్వీకరించే కొబ్బరి నీరు, పాలు, ఫలాలు, గంగాజలం పంచామృతం లాంటివన్నీ సాత్విక గుణాలను కలిగి ఉంటాయి కనుక అవి జటరాగ్నిమండలి మందగించకుండా కాపాడుతాయని వెల్లడించారు. కఫాన్ని శమింప చేసి,శరీర పోషణ చేస్తాయిని వివరించారు. ముఖ్యంగా గర్భిణీలు, వృద్ధులు, చిన్నపిల్లలు, ఇతరత్రా ఏవైనా దీర్ఘకాలిక రోగాలతో బాధపడేవాళ్లు వారి దేహానుసారంగా ఉపవాస దీక్ష చేయడం, జాగరణ దీక్ష చేయడం, చేయకపోవడం వివేచనతో అనుసరించడం ఉత్తమం అని అన్నారు.

శివరాత్రి మానసికంగా ఆధ్యాత్మికంగా చాలా ఉత్తమమైన గుణాలను మనుషుల్లో నింపుతుందని పేర్కొన్నారు. మనసులో రజోతమగుణాలు తగ్గి సాత్వికత పెరగడం వల్ల స్వస్థత చేకూరుతుందని, అహంకారశమనం, మనో శుద్ధి ,ఇంద్రియ నిగ్రహణం పెంపొందడానికి శివరాత్రి ఉపవాసము జాగరణ దీక్షగా చేయడం అనాదిగా వస్తున్న ఆరోగ్యకరమైన ఆచారం పద్ధతి అని అంటూ, వేదవేద్యులైన ఋషులు దీనిని మన పండుగల్లో ఆచరణలో చేర్చి మనకి ఎంతో మేలు చేసినారని అన్నారు.

ఇంకా శివరాత్రి జాగరణ ఉపవాసం చేసిన మరుసటి రోజు ఉదయాన గోరువెచ్చని నీరు స్వీకరించాలని, పలుచని గంజి లేదా పాయసం తేలికైన ఆహారము తీసుకొని ఉపవాస దీక్షను విరమించడం ఆరోగ్యప్రదమన్నారు. దీని ద్వారా జటరాగ్ని మెల్లగా ప్రేరితమై చక్కని జీర్ణక్రియకి తోడ్పడుతుందని డాక్టర్ మాధవి లత పేర్కొన్నారు.

# కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌లో మేయర్, డిప్యూటీ మేయర్ ఏకగ్రీవ ఎన్నిక...

**●మేయర్‌గా మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్‌గా సిరిపురపు లలితా కుమారి ఎన్నిక.**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**








కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించబడింది. మున్సిపల్ సాధారణ ఎన్నికల అనంతరం నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారం మరియు మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల కార్యక్రమం నియమావళి ప్రకారం నిర్వహించబడింది. సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అధ్యక్షత వహించి,ఎన్నికైన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. మొత్తం 60 డివిజన్లకు గాను ఎన్నికైన కార్పొరేటర్లు ప్రమాణ స్వీకారం చేశారు. సీపీఐ పార్టీకి చెందిన 22 మంది, కాంగ్రెస్ పార్టీకి చెందిన 22 మంది, బీజేపీకి చెందిన 1 మంది, సీపీఎం పార్టీకి చెందిన 1 మంది, స్వతంత్రంగా గెలుపొందిన 6 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన 8 మంది కార్పొరేటర్లు గైర్హాజరయ్యారు. అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల ప్రక్రియ నిర్వహించబడింది. 20వ డివిజన్‌కు చెందిన సీపీఐ కార్పొరేటర్ మూడ్ గణేష్ మేయర్‌గా, 8వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ కార్పొరేటర్ సిరిపురపు లలితా కుమారి డిప్యూటీ మేయర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఎక్స్-అఫీషియో సభ్యులుగా సమావేశానికి హాజరైన స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ, కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో సమాన అభివృద్ధి సాధించేందుకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. పట్టణంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా పారదర్శక, బాధ్యతాయుత పాలన అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఎక్స్-అఫీషియో సభ్యులు నూతనంగా ఎన్నికైనమేయర్,డిప్యూటీమేయర్,కార్పొరేటర్లందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, కార్పొరేషన్ అభివృద్ధి కోసం సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు అమోయ్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన ఐడీఓసి కార్యాలయం నుండి వెబ్‌కాస్టింగ్ ద్వారా ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు. ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించబడినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, సంబంధిత శాఖల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.


# మోడీ నిరంకుశ నిర్ణయాలకు వ్యతిరేకంగా..

**●అంబేద్కర్ విగ్రహం ముందు గురజాల గోపి మౌన ప్రదర్శన..**

**●రాహుల్, రేణుకా చౌదరిలకు ఇచ్చిన ఉల్లంఘన నోటీసులు వెనక్కి తీసుకోవాలి..**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**





ప్రధాని నరేంద్ర మోడీ తీసుకుంటున్న నిరంకుశ నిర్ణయాలకు నిరసనగా మణుగూరు లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడలి వద్ద సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మౌన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ, రేణుకా చౌదరిలపై జారీ చేసిన సభా ఉల్లంఘన నోటీసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురిజాల గోపి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తోందని ఆరోపించారు. ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన విమర్శించారు.

రాహుల్ గాంధీ, రేణుకా చౌదరి వంటి సీనియర్ నాయకులపై అనవసర ఆరోపణలు చేయడం సరికాదని, ఇది ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని గోపి పేర్కొన్నారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా తమ నిరసన కొనసాగుతుందని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే వరకు పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనం సరోజ, ఎండి షబానా,కోరి శ్యామల దేరంగుల సుజాత, రెడ్డీబోయిన రేణుక, కన్నాపురం శైలజ, సౌజన్య డాకూరి, లక్కీశెట్టి హేమలత, మరియు సీనియర్ నాయకులు ఎండీ షేరిఫ్, పింగళి మాధవ రెడ్డి, వెంకట చారి, మరియు యువజన నాయకులు పార్టీ కార్యకర్తలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## దహన సంస్కారాలకు మేము సైతం మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ సాయం...

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**



మణుగూరు మండలం బ్రహ్మంగారి గుట్ట పంచాయతీకి చెందిన ఎలక్ట్రిషన్ రమణ 40 సంవత్సరాలు అనారోగ్యంతో మరణించారని తెలుసుకొని సోమవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వీరమాచినేని చెన్నకేశవులు సహకారంతో ఎలక్ట్రిషన్ రమణ దహన సంస్కారాల కొరకు 4000 రూపాయలు కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేము సైతం మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ కోశాధికారి రంగా శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షులు మంగి మల్లికార్జున్ యాదవ్, అంబులెన్స్ డ్రైవర్ ప్రదీప్, ట్రస్ట్ సభ్యులు పీ జగన్ మోహన్, తమ్మిశెట్టి వాసు, చిందుకూరి రామారావు, టైలరింగ్ లక్ష్మణ్, గ్రామ సర్పంచ్ పూనం రమేష్, సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, పెద్దలు వనచర్ల నాగరాజు, బడే రామ్ మోహన్, వంట మాస్టర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన బాహుబలి విద్యార్థులను తయారుచేసిన పిడి





**●క్రీడలతోనే క్రమశిక్షణ, ఆహ్లాదకరమైన జీవితాన్ని పెంపొందించుకోవచ్చు.**

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 16 ఫిబ్రవరి**

కరీంనగర్ జిల్లా కేంద్రం లో ఇటీవల జరిగిన సీఎం కప్ క్రీడా పోటీలలో "వెయిట్ లిఫ్టింగ్" (బరువులు ఎత్తడం) లో జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎస్. సాయి శ్రీవర్ధన్ (9వతరగతి), కె. సాయి శ్రీనిథ్, (9వతరగతి) పి.రంజిత్ (9వ తరగతి) యం.డి. ఇర్ ఫాన్ ఖాన్ (10వ తరగతి) సైక్లింగ్ లో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ బాహుబలి విద్యార్థులను "మెడల్స్" తో సోమవారం రోజున సత్కరించారు. నిజమైన బాహుబలి విద్యార్థులను తయారు చేసిన పిడి "మాంకాల ప్రేమలత" ను ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు మరియు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు అభినందించారు. జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాల అంటేనే క్రీడలకు కేంద్రంగా, క్రమశిక్షణకు నిలయంగా మారిందని

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. క్రీడలతోనే క్రమశిక్షణ మరియు ఆహ్లాదకరమైన జీవితాన్ని మెరుగుపరుచుకోవచ్చని, ఆనంద గా గడపవచ్చని పిడి (ఫిజికల్ డైరెక్టర్) యం. ప్రేమలత విద్యార్థులకు సూచించారు. తదనంతరం బాహుబలి విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం వి. సంతోష్ కుమార్, కె. రవీందర్ రెడ్డి, ఏసు మని, కె.జ్యోతి, వనజ, యం.శ్రీనివాస్, ఎం. స్వామి, కె.సంపత్, ప్రభాకర్, శైలజ, లక్ష్మి, రాం.రాజయ్య తదితరులు విద్యార్థులను ఆశీర్వదించారు. హైదరాబాదులో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు హాజరు కానున్నట్లు హెచ్.ఎం. మరియు పి.డి లు ఈ సన్మానోత్సవం సందర్భంగా తెలిపారు.

## వల్లభాపురం శ్రీ గౌరీ పశుపతినాథ్ స్వామి కళ్యాణం కమనీయం





**●ఆలయ అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి**

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 16 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్లభాపురం గ్రామంలోని శ్రీ పశుపతినాథ్ దేవస్థానం లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అత్యంత భక్తి శ్రద్ధలతో, అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఆలయం పుష్పాలంకరణలతో కళకళలాడుతూ భక్తులతో నిండిపోయింది. తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమై రోజు పొడవునా నిరంతరంగా కొన సాగాయి. సాయంత్రం 7:10 గంటలకు శ్రీ గౌరీ పశుపతినాథ్ స్వామి దివ్య కళ్యాణ మహోత్సవం (శివపార్వతి కళ్యాణం) వైభవంగా జరిగింది. వేద మంత్రోచ్చారణల మధ్య అర్చకులుసంప్రదాయబద్ధంగా కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులు ఇచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు సమీప గ్రామాల నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ మహాశివరాత్రి రోజున కళ్యాణోత్సవం నిర్వహించడం ప్రత్యేకత అని తెలిపారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాదం పంపిణీ చేశారు. తదుపరి రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాల సమయాన విశేష పంచామృత సహిత రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించబడింది. పాలు, పెరుగు, తేనె, నెయ్యి, పంచదారలతో అభిషేకం చేసి భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు సమర్పించారు. రాత్రి వేళ ఆలయం అంతా శివనామస్మరణతో మార్మోగింది. అనంతరం భక్తులందరికీ వేదాశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి, శివకుమార్ గొంగళ్ళ మఠం,నాగభూషణం గొంగళ్ళ మఠం,ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావన ఋషి, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనేక మంది భక్తులు తమ మొక్కులు చెల్లించుకొని స్వామివారి ఆశీస్సులు పొందారు. మొత్తంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు భక్తి పారవశ్యంతో, ఆధ్యాత్మిక ఉత్సాహంతో విజవంతంగా ముగిశాయి. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొని శివభక్తుల హృదయాలలో అపూర్వ ఆనందాన్ని నింపాయి.

## నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం పాల్గొన్న ఎమ్మెల్యే జారే

**జన సముద్రం న్యూస్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట**




ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన. ఈ కార్యక్రమంలో నూతన మున్సిపాలిటీ తొలి చైర్మన్‌గా ఎన్నికైన జూపల్లి శశికళ, వైస్ చైర్మన్‌గా ఎన్నికైన జూపల్లి రమేష్ బాబు మరియు మిగిలిన 15 మంది కౌన్సిలర్ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం మున్సిపాలిటీ భవనం నందు ఘనంగా నిర్వహించబడింది ఈ. కార్యక్రమంలో నూతన చైర్మన్ వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్‌లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ప్రజాప్రతినిధి ప్రధాన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధే తన లక్ష్యమని రాజకీయ భేదాభిప్రాయాలు పక్కన పెట్టి ప్రజా సమస్యల పరిష్కారంలో ఏకమై పని చేయాలని ఆయన సూచించారు. స్వార్థ ప్రయోజనాలు కాకుండా ప్రజాహితాన్ని ముందుంచుకుని పారదర్శకంగా నిబద్ధతతో సేవ చేయాలని నూతన ప్రజాప్రతినిధులకు హితవు పలికారు.

అశ్వారావుపేట మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి పరిశుభ్రత తాగునీరు వీధిదీపాలు డ్రైనేజీ వంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు యువత మున్సిపాలిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి శివాలయంలో మహా అన్నప్రసాద కార్యక్రమం

**ఎల్కతుర్తి, ఫిబ్రవరి 16 (జనసముద్రం):**



హుస్నాబాద్ నియోజకవర్గం, హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని శివాలయంలో మహాశివరాత్రి పర్వదినం అనంతరం ఆలయ ఆవరణలో భక్తుల కొరకు మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అన్నదాన దాతలు గోలి వివేక్, అల్లి శ్రీహరి, దుద్దుల శ్రీధర్, లోకిని సూరయ్యల సాయ సహకారాలతో ఈ మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శివాలయ ప్రాంగణంలో భక్తులకు సమృద్ధిగా అన్నదానం అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదానం, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులు అన్నదాన దాతలకు అభివందనాలు తెలియజేస్తూ అన్నదాత సుఖీభవ అని ఆశీర్వదించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ సర్పంచ్, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మహబూబాబాద్ అభివృద్ధి -- ప్రజల ఆశయ సాధన

**●మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ జ్యోతి రమేష్ కి హార్దిక శుభాకాంక్షలు**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 16


మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో మెజారిటీ కౌన్సిలర్ల మద్దతుతో నూతనంగా ఎన్నుకోబడిన మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ (స్వతంత్ర అభ్యర్థి) జ్యోతి రమేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందచేసి శాలువాతో సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే, డీసీసీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ. మహబూబాద్ జిల్లా ఎమ్మెల్యే మురళి నాయక్ ఆధ్వర్యంలో స్వతంత్ర అభ్యర్థి కాంగ్రెస్ పార్టీలో చేరటంతో మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. గత మూడు రోజులుగా

ఈ విజయంతో జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ మరింత బలపడిందని నాయకులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే మురళీ నాయక్ నిరంతర పోరాట పటిమ, డిసిసి అధ్యక్షురాలు డాక్టర్ ఉమా మురళి నాయక్ సమర్థ నాయకత్వం,



చాకచక్యమైన వ్యూహంతో ఈ విజయం సాధ్యమైందని వారు అభిప్రాయపడ్డారు. మహబూబాబాద్ పట్టణ అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజాసేవలో నూతన అధ్యాయం ప్రారంభమైందని ఆశిస్తూ చైర్మన్ జ్యోతి రమేష్ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకొని పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ మాట్లాడుతూ మానుకోట పట్టణం ని ప్రగతి పథంలోనే అభివృద్ధి కి నాంది పలుకుతా, ఎలాంటి ఒత్తుళ్లకు లోను కాకుండా అన్నాపని సక్రమంగా చేసి పట్టణాన్ని అభివృద్ధి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమని రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్యే మురళి నాయక్ ఆధ్వర్యంలో పనిచేసి అభివృద్ధి



అంటే ఎలా ఉంటుందో చూపిస్తానని, నా ఎన్నికకు సహకరించిన ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే మురళి నాయక్, డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్, మాజీ డిసిసి అధ్యక్షులు భరచంద్ రెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. చైర్మన్ గుగులోతు జ్యోతి రమేష్ నాయక్ ని అభినందించిన వారిలో డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్, ఎమ్మెల్యే మురళి నాయక్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, మున్సిపల్ కౌన్సిలర్ రాజేశ్వర్, ఆర్డిఓ, ఎమ్మార్వో, వైస్ చైర్మన్ సోమయ్య, జిల్లా నాయకులు పద్మం ప్రవీణ్ కుమార్, కార్పొరేషన్ కౌన్సిలర్లు ఖలీల్, రాజు, నాగేశ్వరరావు, కాటా భాస్కర్, శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# ఇందిరా పార్క్ వద్ద మహాధర్నాను విజయవంతం చేయండి

**●సంకా బద్రినారాయణ**

**●జిల్లా అధ్యక్షులు( రేవా)**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 16;

విశ్రాంత ఉద్యోగుల సంఘ మహబూబాబాద్ లో రేవా జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించినది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సంకా బద్రి నారాయణ, గౌరవ అధ్యక్షులు సోమ గోవర్ధన్ మాట్లాడుతూ ఫిబ్రవరి 18 నాడు ధర్నా చౌక్,ఇందిరా పార్కు వద్ద జరిగే మహా ధర్నా విజయవంతం చేయాలని అన్నారు. ఈ ధర్నాకు రిటైర్డ్ ఉద్యోగులు,ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయుటకు సహకరించాలని కోరినారు. ఇప్పటికీ 66 మంది మరణించడం బాధాకరం అదేవిధంగా సోమవారం మరణించిన వెంకటేశ్వర నాయక్ జూనియర్ లెక్చరర్ కు



శ్రద్ధాంజలి ఘటిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించనైనది. అనంతరం మాట్లాడుతూ 2024 మార్చి నుండి రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ఉపాధ్యాయులకు చెల్లించవలసిన బకాయిలు ఇప్పటివరకు చెల్లించకపోవడం వలన ఆర్థిక ఇబ్బందులతో, మానసిక వేదనతో వైద్య ఖర్చులు అందక మరణించినారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగులకు ఉపాధ్యాయులకు రిటైర్డ్ అయినా వారికి వెంటనే బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చినారు, అయినా ఇప్పటివరకు మాకు రావలసిన బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఇవ్వలేదు. అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్టుగా మేం దాచుకున్న మా డబ్బులను ఇతర కార్యక్రమాలకు వినియోగించడం రిటైర్డ్ ఉద్యోగులను, ఉపాధ్యాయులను వంచించడమే అవుతుంది అనారోగ్య కారణాలతో, ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాన్ని సాకడం చాలా కష్టతరంగా ఉంటుంది ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మాకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. కానీ ఈ రాతి గుండె ప్రభుత్వం మన సమస్య పట్ల పట్టనట్లు వ్యవహరిస్తుంది, ఇకమీదట ఎవరు కూడా మరణించ కుండ చూడాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాము ఈ సమావేశంలో గుదే. చంద్రమౌళి, రావుల నిరంజన్ రెడ్డి, సుంకరి వెంకటేశ్వర్లు, కోల దర్గయ్య, మైసయ్య, గరికపాటి వెంకటేశ్వర్లు, బైరి జనార్ధన్, ప్రవీణ్ కుమార్ పి. విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# సామినేనికే సానుకూలం..

**●మధిర మున్సిపల్ చైర్మన్ గా సామినేని సుజాత కే అవకాశం..**

**●మరోసారి ఇల్లందులపాడు నాలుగో వార్డ్ కే దక్కిన మధిర మున్సిపల్ చైర్మన్ పీఠం..**

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...

మధిర మున్సిపల్ ఎన్నికలు జరిగిన మరునాడే మధిర మున్సిపల్ చైర్మన్గా నాలుగో వార్డుకు చెందిన సామినేని సుజాతకే చైర్మన్ పీఠం దక్కుతున్నట్లు జన సముద్రంసోషల్ మీడియా



గద్దల కళ్యాణ్ ద్వారా పేర్కొనడం జరిగింది. కానీ చాలామంది నమ్మలేదు అది ఫేక్ న్యూస్ అంటూ కొట్టి పారేశారు కానీ జన సముద్రం న్యూస్ లోతుగా విశ్లేషణ చేయగా మారిన రాజకీయ నేపథ్యంలో తప్పనిసరిగా కమ్మ సామాజిక వర్గానికే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చైర్మన్ పీఠం అందించబోతున్నట్లు నాకున్న జర్నలిజంలో ఉన్న అనుభవంతో ఈ సమాచారం నేను ప్రకటించడం జరిగింది.

మరికొద్ది సేపట్లో మధిర మున్సిపల్ చైర్మన్గా ఇల్లందులపాడు నాలుగో వార్డుకు చెందిన సామినేని సుజాత గారికే మధిర మున్సిపల్ చైర్మన్గా అవకాశం దక్కనుంది. ఇది జన సముద్రం న్యూస్ కిఉన్న విశ్వాసినేహిత. అందుకే జన సముద్రంన్యూస్ లో గద్దల కళ్యాణ్ వార్త వస్తే దాదాపుగా ఖరారు అయినట్లుగా మధిర ప్రాంత ప్రజలు చెప్పుకుంటున్నారు. వార్తలు విషయంలో నియమా నిబద్ధత కలిగి వాస్తవాలు ప్రజల ముందు ఉంచుటంలో జన సముద్రం న్యూస్ కి ఉన్న ప్రత్యేకత ఇదే. డిప్యూటీ సీఎం తన రాజకీయ చాణిక్యతను మరోసారి స్పష్టం చేస్తూ భవిష్యత్ రాజకీయాలను దృష్టిలో ఉంచుకొని ఈ చైర్మన్ ఎన్నిక జరిగినట్లుగా భావించడం జరుగుతుంది.

## వార్డు సభ్యులకు 2018 పంచాయతీ రాజ్ చట్టం పై అవగాహన కార్యక్రమం.

జన సముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

తెలంగాణ పంచాయతీరాజ్ కమిషనర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల అనుసరించి పంచాయతీరాజ్ చట్టం 2018 పై అవగాహన కల్పించుటకు నూతన ఎన్నిక కాబడిన అశ్వాపురం మండలంలోని వార్డు సభ్యులకు రెండు విడుతలుగా ఐదు రోజులపాటు మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించబడుతోంది. మొదటి విడత శిక్షణ కార్యక్రమం ది.16-02-2026 నుండి 20-02-2026 వరకు నిర్వహించబడగా, ఈ



కార్యక్రమాన్ని ఎంపీడీఓ జి. ముత్యాల రావు ప్రారంభించారు. మొదటి విడతలో 12 గ్రామ పంచాయతీల వార్డు సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ, ఐదు రోజులపాటు నిర్వహించే ఈ శిక్షణ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ వార్డు సభ్యులు సమర్థంగా వినియోగించుకుని తమ గ్రామ పంచాయతీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.

రెండవ విడత శిక్షణ కార్యక్రమం మిగిలిన 12 గ్రామ పంచాయతీలకు ది.23-02-2026 నుండి 27-02-2026 వరకు నిర్వహించబడుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ముత్యాల రావు, యూడీసీ డి. పద్మావతి , అశ్వాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి దాసరి మల్లేశం టీఓటీలు, వివిధ గ్రామాల గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కాల్వపల్లి లో పెసా గ్రామ సభ

జానసముద్రం తాడ్వాయి ప్రతినిధి దుబాసి సుధాకర్

పెసా కమిటీ నుండి సర్పంచ్ ఉప సర్పంచ్ లకు సన్మానం చేయడం అలాగే పెసా గ్రామ సభ నిర్వహించడం జరిగిందిలి ఈరోజు తేదీ.16/02/2026 రోజున కాల్వపల్లి మండలం ౦౦ తాడ్వాయి లో పేసా గ్రామసభ నూతనంగా ఏర్పడినటువంటి పాలకమండలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి స్థానిక సర్పంచ్ శ్రీమతి కోరగట్ల సృజనగారు అధ్యక్షత వహించగా ఈ



సమావేశంలో గ్రామపంచాయతీ అభివృద్ధిపై పలు అంశాలపై చర్చించి ఏకగ్రీవంగా తీర్మానించినది ఈ సమావేశంలో స్థానిక పంచాయతీ సెక్రెటరీ పిట్టల రవి గారు ఉప సర్పంచ్ సిద్ధబోయిన కార్తీక్ గారు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు మహిళా సంఘాల సభ్యులు పెసా ఉపాధ్యక్షులు సిద్ధబోయిన నరసింగరావు గారు మొబిలైజర్ ఆలం శ్రీను తదితరులు పాల్గొనడం జరిగింది

## వార్డ్ కౌన్సిలర్ పదవి కాదు, ప్రజల మీ మీద పెట్టుకున్న నమ్మకం.

**మేకల రాజా ఎమ్మార్పీఎస్ మధిరలి మండల అధ్యక్షులు**

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్

మధిర మున్సిపాలిటీలో గల ఇటీవలే జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా వార్డ్ కౌన్సిలర్లుగా గెలుపొందిన, ప్రతి ఒక్క వార్డ్ కౌన్సిలర్లకు ముందుగా నా హృదయపూర్వకధన్యవాదాలు. గతంలో వార్డ్ కౌన్సిలర్ గా గెలుపొందిన వారు, ఇప్పుడు నూతనంగా వార్డ్ కౌన్సిలర్ గా గెలుపొందిన వారిని ముందుకు నడిపించుకుంటూ, ప్రతి సమస్యని వాళ్లకి అర్థమంతమయ్యేలాగా చెప్పుకుంటూ, వార్డుల్లో ఉన్న ప్రతి సమస్యలు తెలుసుకుంటూ, వాటిని పరిష్కరిస్తూ, ప్రజలతో ముందుకు సాగాలని ప్రతి ఒక్క వార్డ్ కౌన్సిలర్లకు నా హృదయపూర్వక





ధన్యవాదాలు.. మేకల రాజా ఎమ్మార్పీఎస్ మధిర మండల అధ్యక్షులు

## ప్రమాణ స్వీకార మహోత్సవ సందర్భంగా హుజూర్ నగర్ పురపాలక సంఘ కౌన్సిల్ 23వ వార్డు కౌన్సిలర్ అట్లూరి మంజుల

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 17 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అలవాల రవి



మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ హుజూర్ నగర్ మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకోవడం ప్రజల విశ్వాసానికి నిదర్శనంగా నిలిచిందన్నారు. పట్టణ ప్రజలు అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీకి ఇచ్చిన మద్దతు ఈ విజయంతో స్పష్టమైందని ఆమె తెలిపారు

## హుజూర్ నగర్ పురపాలక సంఘం కౌన్సిల్ 18వ వార్డు కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారం చేసిన జక్కుల మల్లయ్య

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 17 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి రిపోర్టర్ అల్వాల రవి




## మిత్రుడి, క్లాసుమేట్ తల్లీ అంతిమయాత్రలో పాల్గొని పాడే మోసిన చిలువేరు సమ్మయ్య గౌడ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 16

మహబూబాబాద్ జిల్లా

కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన ఏ ఎం సి కేసముద్రం లో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న అంబాల భాస్కర్, ఆర్.ఎం.పి మురళీ,చిన్ననాటి మిత్రుడు, క్లాసుమేట్ పీసీ అంబాల కిరణ్ గౌడ్ తల్లీ అంబాల యాక లక్ష్మి మరణించగా చిన్ననాటి మిత్రులు, క్లాసుమేట్ సమ్మిగౌడ్ చిలువేరు, చాగంటి రాములు, కట్టన్న, పులిగిల్ల కిరణ్ వారి ఇంటికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు... అంతిమయాత్రలో పాల్గొని పాడే మోసారు చిలువేరు సమ్మయ్య గౌడ్ అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారికి



మనోధైర్యాన్ని కల్పించారు.. ఈ కార్యక్రమంలో వారి వెంట జగన్ గౌడ్, కన్నయ్య మునికుంట్ల, కోతి వెంకటేశ్వర్లు, కన్న యాకయ్య, మునికుంట్ల ఐలేష్ తదితరులు పాల్గొన్నారు

## జగన్నాయకులగూడెం,అవుసలి తండాలో ఘనంగా సేవాలాల్ జయంతి 287వ జయంతి వేడుకలు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 16



మహబూబాబాద్ జగన్నాయకులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని అవుసలి తండాలో శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే తండా పరిసరాలు పండుగ వాతావరణంలో ముస్తాబయ్యాయి. సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు భజనలు, మంగళహారతులతో కార్యక్రమాన్ని ఆధ్యాత్మికంగా అలంకరించారు. ఈ సందర్భంగా సేవాలాల్ కమిటీ సభ్యులు బానోత్ లక్ష్మణ్, భూక్య లక్ష్మణ, బానోతు సురేష్, దేవసూత్ కిసన్ పాల్గొన్నారు. తండా పెద్దమనుషులు బానోతు ధన్సింగ్, గోపాల్ నాయక్ వేడుకల్లో ముఖ్య పాత్ర పోషించారు. గ్రామ సర్పంచ్ సోలం రాధా, ఉప సర్పంచ్ మూడవ సురేష్, మాజీ ఎంపిటిసి మాధవ పెద్ది రెడ్డి హాజరై సేవాలాల్ మహారాజ్ ఆశయాలను కొనియాడారు. ప్రసంగించిన నాయకులు సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజ అభ్యున్నతికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన బోధించిన సద్గుణాలు, ఐక్యత, నైతిక విలువలు యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, సాంప్రదాయ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తండా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఉసల తండాలో ఉత్సాహభరితంగా, భక్తి శ్రద్ధల మధ్య కొనసాగాయి.

# చొప్పదండి మున్సిపల్ వార్డు కౌన్సిల్ సభ్యుల ప్రమాణ స్వీకారం

●చైర్ పర్సన్ గా కాంగ్రెస్ అభ్యర్థి వడ్లూరి సరిత

●వైస్ చైర్పర్సన్ గా పెరుమాండ్ల మానస

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

2వ సాధారణ పురపాలికల ఎన్నికలు సందర్భంగా 2026లో భాగంగా పురపాలక సంఘం చొప్పదండి యందు నిర్వహించబడిన (14)వార్డుల యొక్క వార్డు సభ్యుల ఎన్నికలలో గెలుపొందిన వార్డు కౌన్సిల్ సభ్యుల యొక్క ప్రమాణస్వీకారము, చైర్ పర్సన్ మరియు వైస్ చైర్పర్సన్ల ఎన్నిక నిమిత్తం చొప్పదండి పట్టణములోని ప్రభుత్వ జూనియర్ కళాశాలయందు మున్సిపల్ కమిషనర్ టి.మనోహర్ గారి ఆధ్వర్యములో ప్రత్యేక, ప్రిసైడింగ్ అధికారి వి.జగదీశ్వర్ గారి సమక్షములో ప్రత్యేక సమావేశము ఏర్పాటు చేయనైనది. ఇట్టి సమావేశములో ఉదయం 11.00 గంటలకు (14) మంది వార్డు కౌన్సిల్ సభ్యుల ప్రమాణ స్వీకారము అక్షర క్రమములో నిర్వహించడం జరిగినది. తదుపరి మధ్యాహ్నం



నిర్వహించిన చైర్ పర్సన్ మరియు వైస్ చైర్పర్సన్ ఎన్నికలలో భాగంగా చైర్ పర్సన్ ఎన్నిక నిమిత్తం 1వ వార్డు సభ్యురాలైన సరిత వడ్లూరి మరియు వైస్ చైర్ పర్సన్ ఎన్నిక నిమిత్తం 14వ వార్డు సభ్యురాలైన పెరుమాండ్ల మానస గారల అభ్యర్థిత్వంను ఖరారు చేస్తూ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి విప్ జారీ చేసినారు, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక కొరకు 8వ వార్డు సభ్యుడు రాజన్నల రాజు అభ్యర్థిగా నిలిచినారు. చైర్ పర్సన్ ఎన్నిక నిర్వహించగా ఒక్కరు మాత్రమే బరిలో ఉన్నందున భారత జాతీయ కాంగ్రెస్కు చెందిన 10మంది సభ్యులు 1 భారత రాష్ట్ర సమితి సభ్యురాలు మరియు ఎక్స్అఫిషియో సభ్యులు గారైన మేడిపల్లి సత్యం గారలు చేతులు ఎత్తే పద్దతిలో మద్దతు ప్రకటించగా 1వ వార్డు సభ్యురాలైన సరిత వడ్లూరి గారు చైర్ పర్సన్ గా ఎన్నిక కాబడినారు. వైస్ చైర్పర్సన్ ఎన్నిక నిమిత్తం నిర్వహించిన ఎన్నికలలో భారత జాతీయ కాంగ్రెస్కు చెందిన 10మంది సభ్యులు 1 భారత రాష్ట్ర సమితి సభ్యురాలు మరియు ఎక్అఫిషియో సభ్యులు గారైన మేడిపల్లి సత్యం చేతులు ఎత్తే పద్ధతిలో మద్దతు ప్రకటించగా 14వ వార్డు సభ్యురాలైన పెరుమాండ్ల మానస వైస్ చైర్పర్సన్గా ఎన్నిక కాబడినారు. రాజన్నల రాజుకు భారతీయ జనతా పార్టీకి చెందిన (3)సభ్యుల మద్దతు మాత్రమే లభించినది. ఇట్టి ప్రత్యేక సమావేశము యందు మున్సిపల్ మేనేజర్ డి. ప్రశాంత్ కుమార్, ఎఇ డి.నరేష్, టిపిఓ యం.తిరుపతమ్మ, సీనియర్ అకౌంటెంట్ నరేందర్, డిప్యూటీ యంఆర్ఎ మన్విత్సింగ్, యంపిఓ రాజోగోపాల్రెడ్డి మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమమునకు చొప్పదండి సిఐ. ప్రదీప్కుమార్ మరియు ఎస్ఐ నరేష్ రెడ్డి గారల ఆధ్వర్యములో కట్టుదిట్టమైన భద్రత చర్యలు గైకొనబడినవి తెలిపారు.

# పెండింగ్లో ఉన్న పనులను పరిశీలిస్తున్న మాజీ కార్పొరేటర్

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 17

హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని బృందావన్ కాలని లో చేపట్టవలసిన, పెండింగ్ లో ఉన్న సేవరేజ్ పైప్ లైన్ పనులను, అలానే చేపట్ట వలసిన పలు అభివృధి పనులను జలమండలి సిబ్బంది, జిహెచ్ఎంసి వీధి దీపాల సిబ్బంది, కాలనీ వాసులతో కలసి పరిశీలించిన తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీ వారి విజ్ఞప్తి మేరకు జలమండలి అధికారులతో పర్యటించి పాత సెవరేజ్ లైన్ను మార్చి నూతన సెవరేజ్ పునర్నించాలని కోరగా, జలమండలి అధికారులతో కలసి చర్చించి, పరిష్కారం చూపి, పనులను వెంటనే మొదలు పెట్టాలని అధికారులకు చెప్పడం జరిగింది అలానే



పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మరియు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని నార్నె శ్రీనివాసరావు తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని నార్నె శ్రీనివాసరావు చెప్పడం జరిగినది, అలానే అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి సూపర్వైజర్ నరేంద్ర వారి సిబ్బంది, వీధి దీపాల ఇంచార్జి సుధాకర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా ఇందిరమ్మ ఇళ్ళ పేరుతో పక్కదారి పడుతుందా? ...

●నదిలో జెసిబి పెట్టి మరి ట్రాక్టర్లకు లోడ్ చేస్తున్న వైనం..

జనసముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...

మధిర మండల పరిధిలోని నక్కల గర్బు నుండి ఇసుక అక్రమంగా రవాణా జరుగుతుంది అంటే అవుననే చెప్పుకోవచ్చు ఎందుకంటే ఇసుక మాఫియా అక్రమార్కులుగా చలామణి అవుతున్నటువంటి ఇసుక మాఫియా వ్యక్తులు చెప్పిన మాటే వేదం



అన్నట్లుగా వ్యవహరిస్తున్న తీరుపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆ ఇసుక మాఫియా ఆగడాలపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. బోనకల్ మండలం అయిన వైరా మండలం అయిన ఇందిరమ్మ ఇంటి ఇసుక కూపన్లను కొంతమంది అధికారులతో రాజీపడి కూపన్లను తనకిష్టం వచ్చిన రేటు పై ఇసుక రవాణా చేయటం చర్చనియామాశమైంది . మరి మధిర మండలంలోని ఇందిరమ్మ ఇంటికి కూపన్లు వేరే మండలమే కాకుండా పక్క నియోజకవర్గంలోని గ్రామాలకు సైతం వెళుతున్నట్లు సమాచారం దీనిపై పై అధికారులు చొరవ తీసుకొని ఇసుక అక్రమ రవాణా కి అడ్డుకట్ట వేయాలని నక్కలగరువు గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# విజయవంతంగా ముగిసిన మహబూబాబాద్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్...

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 16

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపల్లి కొత్తపేట లో
యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో గంధంపల్లి-కొత్తపేట యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. పలువురు ఇతర మండలాలు, గ్రామాల నుంచి వచ్చిన జట్లు ఉత్సాహంగా పాల్గొని పోటీలను రసవత్తరంగా మార్చాయి. ఈ టోర్నమెంట్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన చిన్న కృష్ణాపురం జట్టు మొదటి బహుమతిని కైవసం చేసుకుంది. ద్వితీయ బహుమతిని సీతంపేట జట్టు సాధించగా, తృతీయ బహుమతి గంధంపల్లి ఎఫ్ఐసిసి టీమ్కు




లభించింది. టోర్నమెంట్లో అద్భుత ఆటతీరుతో మెప్పించిన చిన్న కృష్ణాపురం జట్టు సభ్యుడు శంకర్కు "మ్యాన్ ఆఫ్ ద సిరీస్" పురస్కారం ప్రదానం చేశారు.ముగింపు కార్యక్రమంలో నిర్వాహకులు మాట్లాడుతూ, గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించడం ద్వారా యువతను మంచి దిశగా నడిపించవచ్చని తెలిపారు. ఈ పోటీలు విజయవంతం కావడానికి సహకరించిన క్రీడాకారులు, గ్రామ పెద్దలు, ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. దాతలు 1వ బహుమతి గంధంపల్లి కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ 30000, 2వ బహుమతి ఉర్దండు జ్ఞాపకార్థం20000, 3వ బహుమతి సింగారం సర్పంచ్ సపవర్ట్ రాందాస్10000, ఈ కార్యక్రమంలో బహుమతులు అందజేసిన వారు వార్డు మెంబర్లు చల్లా సురేష్ పసుపులేటి సతీష్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు వద్దే ఉదయ్ , మదన్ కోడిశాల సాదన్ నారగోని రాంబాబు వరుస ప్రకాష్ మరియు గుగులోతు మహేష్, వాంకుడోత్ కళ్యాణ్, క్రీడాకారులు క్రీడాభిమానులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం

జనసముద్రం న్యూస్ కోహెడ ఫిబ్రవరి 16: (కోహెడ ప్రసాదరావు)

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తీగలకుంటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సోమవారం పల్లె గ్రామంలోని శ్రీ పార్వతీ పరమేశ్వరుల ఆలయంలో ఆదివారంశివకళ్యాణము వైభవోపేతముగా జరిగింది. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో రుద్రాభిషేకం తదితర కార్యక్రమాల్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మ్యాకల స్వర్ణలత సురేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ రాగుల మహేష్, ఆలయ కమిటీ చైర్మన్ నక్క పరమేశ్వర్ రెడ్డి, గ్రామస్తుల ఆధ్వర్యంలో కళ్యాణ వేడుకలు వైభవంగాను ఘనంగాను జరిగాయి. పురాతనమైన పార్వతి ఆలయం శిథిలావస్థకు చేరడంతో గ్రామస్తులు ఆలయాన్ని పునరుద్ధరించి తీర్చిదిద్దారు. ఈ కోవలో ఈ సంవత్సరము తొలుతగా గణేశ,శివపార్వతుల పంచలోహ విగ్రహాల్ని కొనుగోలు చేసి కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. తొలుతగా ఉత్సవ విగ్రహాలను గ్రామంలో పల్లకిలో ఊరేగించారు. అనంతరం గణపతి పూజ,పుణ్యావాచనము, రుద్రాభిషేకము తదితర కార్యక్రమాలతో పాటు శివపార్వతుల కళ్యాణము



కన్నుల పండుగ వైభవంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మ్యాకల స్వర్ణలత సురేందర్ రెడ్డి లు స్వామివారికి పట్టు వస్త్రములను సమర్పించారు. కళ్యాణోత్సవ క్రతువు బ్రహ్మశ్రీ డాక్టర్ కోహెడ ప్రసాదరావు శర్మ, బ్రహ్మశ్రీ డాక్టర్ రామక మోహన్



శర్మ, బ్రహ్మశ్రీ పుష్పేంద్రనాధ మిశ్రా లో నిర్వహించారు. అనంతరమ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవాల్లో పలువురు ప్రముఖులు, గ్రామస్తులు, పక్కల నుండి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఇల్లూరు వాస్తవ్యులు కోట నగేష్, హరిప్రియ మొదటి వివాహ వార్షికోత్సవంసందర్భంగా మదర్ థెరిస్సా దివ్యాంగులకు ఘనంగా అన్న వితరణ.

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్..

ఇల్లూరు గ్రామ వాస్తవ్యులు కోట నగేష్, హరిప్రియ,వివాహ వార్షికోత్సవ సందర్భంగా కోట నగేష్ తల్లిదండ్రులు కోట శ్రీనివాసరావు బేబీ సమక్షంలో దివ్యంగులకు

ఈరోజు మధిర లోని మదర్ థెరిస్సా మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం నందు అన్న వితరణ చేసినారు. నగేష్ హరిప్రియ మీకు పెళ్లి రోజు శుభాకాంక్షలు, మీరు ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని మీరు చేస్తున్న వర్క్ లో ఇంకా అభివృద్ధి కలగాలని కోరుకుంటూ మానసిక దివ్యాంగ పిల్లలు తరపున దేవున్ని ప్రార్థిస్తున్నాము. ఈ అన్న వితరణ కార్యక్రమంలో నగేష్ స్నేహితుడు ప్రేమ్



పాల్గొన్నారు.నగేష్ హరిప్రియ పెళ్లిరోజు సందర్భంగా మానసిక దివ్యాంగ పిల్లలకు అన్న వితరణ చేసినందుకు మీకు మీ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు. కృతజ్ఞతలు.మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం, మధిర. 8328226423 9000328300

# జూపల్లి దంపతుల పట్టాభిషేకం జూపల్లి శశికళమ్మ చైర్మన్గా జూపల్లి రమేష్ బాబు వైస్ చైర్మన్ గా నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం

●అశ్వారావుపేట మున్సిపాలిటీలో వేడుకలో కొత్త నాయకత్వం

జన సముద్రం న్యూస్.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

అశ్వారావుపేట మున్సిపాలిటీ కార్యాలయం ఉత్సవ వాతావరణంలో మునిగిపోయింది. చైర్మన్, ఉపచైర్మన్ ఎన్నికల సందర్భంగా భారీగా తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలు, మహిళా సోదరీమణులు సంబరాల్లో పాల్గొన్నారు. రహదారుల ఇరువైపులా బాణాసంచాలు, టపాసుల శబ్దాలతో ప్రాంతం దద్దరిల్లింది. 22 మంది కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం అనంతరం చైర్మన్గా 6వ వార్డు కౌన్సిలర్ జూపల్లి శశికళ ఏకగ్రీవంగా, ఉపచైర్మన్గా 13వ వార్డు కౌన్సిలర్ జూపల్లి రమేష్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రత్యేక కలెక్టర్ జె కార్తీక్ ఆధ్వర్యంలో ఈ నిర్ణయం ధృడమైంది.నూతన నాయకులు పట్టణ సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, రహదారులు, తాగునీరు వంటి అంశాల్లో ప్రత్యేక దృష్టి పెట్టుతామని హామీ ఇచ్చారు. మంత్రివర్యుల సహకారంతో మున్సిపాలిటీని అభివృద్ధిలో ముందంజలో నిలిపేందుకు అహర్నిశల శ్రమ చేయనున్నట్లు తెలిపారు.జూపల్లి దంపతులు అన్ని కౌన్సిలర్లను శాలువాలతో సత్కరించి స్వీట్లు అందజేశారు. మహిళా కార్యకర్తలు, జూపల్లి సైన్యం సభ్యులు నాయకులను ఘనంగా అభినందించగా,




ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కూడా హాజరై నూతన చైర్మన్, ఉపచైర్మన్లకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల్లో కొత్త ఆశలను నింపిన ఈ ఘన కార్యక్రమం భవిష్యత్ అభివృద్ధి కోసం ప్రజలను ఉత్సాహపరిచింది

# 18 వ.వార్డు కౌన్సిలర్ చెక్కుల మల్లయ్య గారిని గజమాలతో ఘన సన్మానం

జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 17 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సీ రిపోర్టర్ అలవాల రవి

సోమవారం నాడు మున్సిపాలిటీ కౌన్సిల్ హాల్ లో ప్రభుత్వ మున్సిపల్ నిబంధనల ప్రకారం మున్సిపల్ కౌన్సిలర్ జక్కుల మల్లయ్య గారు ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని యల్ డి ఈ డి తెరపై వీక్షించిన అనంతరం18వ వార్డు జక్కుల మల్లయ్య గారిని శాలువా పూలమాలలకు అభినందించినారు కాంగ్రెస్ పార్టీ తరపున విజయం సాధించిన జక్కుల మల్లయ్య గారికి పేరుపేరునా ఆప్యాయంగా పలకరించి శాలవలతో పూలమాలలకు అభినందించి శుభాకాంక్షలు తెలిపినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జక్కుల నవీన్ జక్కుల నాగరాజు జక్కుల నరేందర్ గజ్జి ప్రభాకర్ కొలిశెట్టి నరసింహారావు ఓరుగంటి నాగేశ్వరరావు స్వాతి





హాస్పిటల్ శేఖర్ మున్సిపాలిటీ సిబ్బంది మోహన్ రావు అమరవరం మాధవరావు సుంకరి శివ గూడెం శీను ఆదెళ్ల శ్రీను చెక్కుల సంబయ పిల్లి రవికుమార్ గూడెం నాగలింగం గొల్లగొప్పు ఉపేందర్ ఎస్.కె సైదా మేస్త్రి అమర్నాథ్ రెడ్డి గడ్డం సైదులు జక్కుల వీరయ్య శ్రీనివాస చారి గొల్లపూడి యోహాన్ గుండు రామంజి అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు

# పట్టు వస్త్రాలతో ఓడి బియ్యాలతో శ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వనాథ అలయం

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 16

శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వనాథ దేవాలయంలో శివరాత్రి పురస్కరించుకొని స్వామివారికి అన్నపూజా నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా నేరేడ్మెట్ లో ఉన్న మూడు గుళ్ళు మరియు శ్రీ రామ్ మందిర దేవాలయం మరియు వీరాంజనేయ స్వామి దేవాలయం వాళ్ళు స్వామి వారికి పట్టువస్త్రాలు ఓడి బియ్యాలు సమర్పించారు ఈ సందర్భంగా అందరిని దేవాలయ కమిటీ సభ్యులు శాలువులతో సత్కరించిన దేవాలయ కమిటీ



సభ్యులు మాట్లాడుతూ, శివరాత్రి పర్వదినం సందర్భంగా గత 101 సంవత్సరాలుగా స్వామివారికి అన్నపూజ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు



## 24 గంటలూ కన్పించాల్సిన అవసరం నాకు లేదు - పీఆర్ కల్చర్‌పై శోభిత

బాలీవుడ్‌లో పీఆర్ వ్యవస్థ మరీ ఎక్కువైందని నటీనటులు కొన్ని రోజుల నుంచి అసహనం వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. తరచూ ఇంటర్వ్యూల్లో దీనిపై అభిప్రాయాలు పంచుకుంటున్నారు. దీంతో ఈ అంశం బీటౌన్‌లో చర్చనీయాంశంగా మారింది. తాజాగా నటి శోభిత ధూళిపాళ్ల పీఆర్ కల్చర్ గురించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. తనకు అలాంటివి ఏవీ అవసరం లేదన్న ఆమె.. అలాంటివి కొంతమందికే పనిచేస్తాయన్నారు.

ఇటీవలే 'చీకటిలో' అనే చిత్రంతో పలకరించిన శోభిత.. తాను ఈ చిత్రంలో నటించినందుకు ఎంతో ఆనందంగా ఉన్నట్లు చెప్పారు. "ఈ ప్రాజెక్ట్ గురించి విన్నప్పుడు కథ నచ్చి లోతుగా తెలుసుకోకుండానే అంగీకరించాను. షూటింగ్ ప్రారంభించిన తర్వాత బాగా కనెక్ట్ అయ్యాను. ఇందులోని కొన్ని సన్నివేశాల్లో చక్కని పదజాలం ఉపయోగించారు. భాషపై పట్టులేకపోతే అలాంటి డైలాగులు చెప్పడం చాలా కష్టం. తెలుగు నా మాతృభాష కాబట్టి ఎలాంటి డైలాగునైనా సులువుగా చెప్పగలిగాను. డబ్బింగ్ చెప్పేసమయంలో ప్రతి సన్నివేశాన్ని ఎంజాయ్ చేశాను" అని శోభిత అన్నారు.

ఇక ఇటీవల పెరిగిపోతోన్న పీఆర్ వ్యవస్థ గురించి శోభిత ప్రస్తావించారు. "నేను ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీకి వచ్చాను. ముంబయికి చెందిన నటిని కూడా కాదు. వైజాగ్ నుంచి వచ్చి ప్రతి చిన్న విషయాన్ని నేర్చుకుంటూ ఈ స్థాయికి వచ్చా. నాకు పీఆర్ వ్యవస్థ సెట్ కాదు. అందుకే నాకు దానిపై ఆసక్తి లేదు. 24 గంటలూ అందరికీ కనిపిస్తూ ఉండాలి.. అందరూ నా గురించి మాట్లాడుకోవాలి అని అనుకోను. పీఆర్ కల్చర్ కొంతమందికి పనిచేస్తుంది. అది పూర్తిగా వారి వ్యక్తిగత విషయం. నా సొంత విషయాలపై నాకు స్పష్టత ఉంది. ఇలాంటివి నాకు అవసరం లేదు" అని శోభిత అన్నారు. ఆమె తాజా చిత్రం 'చీకటిలో' అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది.




## 26న ఉదయ్‌పూర్‌లో రష్మిక, విజయ్‌ల పెళ్లి

మార్చి4న హైదరాబాద్‌లో రిసిప్షన్ అంటూ ప్రచారం

టాలీవుడ్‌లో హిట్ ఫెయిర్ హీరో విజయ్ దేవరకొండ- హీరోయిన్ రష్మిక మందన్న పెళ్లి వార్తలు ఇప్పుడు మరింత జోరందుకున్నాయి. వీరు వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నారనే ప్రచారం సోషల్ మీడియా, సినీ వర్గాల్లో వైరల్ అవుతోంది. ఫిబ్రవరి చివరి వారంలో వీరి పెళ్లి జరగనుందనే టాక్ ఇండస్ట్రీలో సెన్సేషన్ సృష్టిస్తోంది. రాజస్థాన్‌లోని అందమైన నగరం ఉదయ్‌పూర్ లోని ఓ రాయల్ ప్యాలెస్‌లో అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల మధ్య సింపుల్‌గా పెళ్లి వేడుక జరపాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 26 తేదీని ముహూర్తంగా ఖరారు చేసినట్లు ఇండస్ట్రీలో చర్చ నడుస్తోంది. ఈ వేడుకను గోప్యంగా ఉంచేందుకు ఎంత ప్రయత్నించినా సోషల్ మీడియాలో సమాచారం లీక్ అవుతూనే ఉండటం గమనార్హం. పెళ్లి వేడుక ఉదయ్‌పూర్‌లో సాదాసీదాగా జరిగినా, అసలు హంగామా మాత్రం హైదరాబాద్ లోనే ఉండబోతుందని టాక్. మార్చి 4న నగరంలోని ప్రముఖ వేదికలో సినీ, రాజకీయ ప్రముఖుల కోసం భారీ రిసెప్షన్ నిర్వహించనున్నట్లు సమాచారం. టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌కు చెందిన పలువురు స్టార్ సెలబ్రిటీలు ఈ వేడుకకు హాజరవుతారని అంచనాలు వ్యక్తమవుతున్నాయి.ఇటీవల విజయ్ దేవరకొండ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఆహ్వాన పత్రిక అందించారనే ప్రచారం ఈ పెళ్లి వార్తలకు మరింత బలం చేకూర్చింది. తాజాగా విజయ్ దేవరకొండ వెడ్డింగ్ కార్డ్ నెట్టింట వైరల్ అవుతుంది. ఇది చాలా సింపుల్‌గా కనిపిస్తుంది. ఈ ఇన్విటేషన్ ప్రకారం వారి వివాహం ఫిబ్రవరి 26న వివాహవం జరగనుందని అర్ధమవుతుంది. రష్మిక - విజయ్‌లతో కలిసి పని చేసిన దర్శకులు, టెక్నీషియన్లు, సన్నిహితులు కూడా ఈ వేడుకలో పాల్గొనే అవకాశముందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ సెలబ్రిటీ వెడ్డింగ్ రిసెప్షన్‌కు ప్రముఖ దర్శకులు, నిర్మాతలు, స్టార్ హీరోలు హాజరవుతారనే అంచనాలు ఉన్నాయి.


## ఫౌజీ షూటింగ్‌లో ప్రభాస్‌కు గాయం



ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రం ఫౌజీ షూటింగ్‌లో స్వల్ప ప్రమాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. గుర్రపు స్వారీ సన్నివేశం చిత్రీకరణ సమయంలో ప్రభాస్ కింద పడిపోవడంతో చేతులకు చిన్న గాయాలు అయినట్లు సినీ వర్గాలు వెల్లడించాయి. చిత్ర బృందం వెంటనే స్పందించి ప్రథమ చికిత్స అందించగా, గాయాలు తీవ్రంగా లేవని తెలిసింది. వైద్యులు ఒకటి రెండు రోజులు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.ప్రస్తుతం ప్రభాస్ సురక్షితంగానే ఉన్నారని, త్వరలోనే మళ్లీ షూటింగ్‌లో పాల్గొననున్నారని యూనిట్ తెలిపింది. ఈ వార్తతో అభిమానులు తొలుత ఆందోళన చెందగా, గాయాలు చిన్నవేనని తెలిసి ఊపిరి పీల్చుకున్నారు. 'ఫౌజీ' చిత్రానికి హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. గతంలో సీతారామంతో ప్రశంసలు అందుకున్న ఆయన, ఈసారి మరింత ఎమోషన్‌తో కూడిన యాక్షన్ డ్రామాను భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారని టాక్. ఈ సినిమాలో ప్రభాస్ బ్రిటిష్ సైనికుడి పాత్రలో కనిపించ నున్నారని సమాచారం. దేశభక్తి, ప్రేమ, త్యాగం వంటి అంశాలతో కథ నడుస్తుందని తెలుస్తోంది. గుర్రపు స్వారీతో కూడిన హై వోల్టేజ్ చేజింగ్ సన్నివేశం సినిమాకే హైలైట్‌గా నిలవనుందని, భారీ సెట్స్ మరియు విజువల్ ఎఫెక్ట్స్‌తో ఈ సన్నివేశాలను రూపొందిస్తున్నారని చిత్ర యూనిట్ చెబుతోంది. ఈ చిత్రంలో ఇమాన్వీ ఇస్మాయిల్ హీరోయిన్‌గా నటిస్తోంది.

## ప్రమోషన్స్ పూర్తి చేసుకున్నాక టైటిల్ వివాదాలు


సినిమా ప్రమోషన్లన్నీ పూర్తి చేసుకున్నాక, సరిగ్గా సెన్సార్ సర్టిఫికేట్ వచ్చే సమయంలో టైటిల్ మార్చాల్సి రావడం నిర్మాతలకు పెద్ద తలనొప్పిగా మారింది. తాజాగా యంగ్ హీరో సుహాస్ నటించిన సినిమా కూడా ఇదే సమస్యను ఎదుర్కొంది. కేవలం సుహాస్ మాత్రమే




కాదు, ఈ మధ్య కాలంలో మరికొన్ని చిన్న సినిమాలు కూడా సెన్సార్ అ÷-జబెక్షన్స్ వల్ల పేర్లు మార్చుకున్నాయి. సుహాస్, శివానీ నగరం జంటగా నటించిన చిత్రం 'హే భగవాన్'. ఈ నెల 20న విడుదలకు సిద్ధమైన ఈ సినిమాపై సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసింది. దేవుడి పేరుతో ఉన్న టైటిల్ వల్ల కొన్ని వర్గాల సెంటిమెంట్స్ దెబ్బతినే అవకాశం ఉందని భావించిన బోర్డు, పేరు మార్చాలని సూచించింది. దీంతో మేకర్స్ చేసేదేమీ లేక చివరి నిమిషంలో టైటిల్‌ను 'హే బలవంత్!' గా మార్చారు. ప్రమోషన్లన్నీ పాత పేరుతోనే జరగడంతో ఈ మార్పు సినిమాపై ఎలాంటి ప్రభావం చూపుతుందోనని చిత్ర యూనిట్ ఆందోళన చెందుతోంది. ఇటీవల విడుదలైన 'వానర' చిత్రానికి కూడా ఇదే పరిస్థితి ఎదురైంది. ఈ చిత్రంలో కుల రాజకీయాలు మరియు సున్నితమైన అంశాలు ఉండటం, టైటిల్ ఏమో హనుమంతుడిని గుర్తు చేసేలా ఉండటంతో సెన్సార్ బోర్డు నో చెప్పింది. దీంతో ఈ సినిమాను 'వనవీర' పేరుతో విడుదల చేయాల్సి వచ్చింది. ప్రమోషన్ల కోసం ఖర్చు పెట్టిన డబ్బు, టైటిల్ రీచ్ అంతా వృథా అయిందని ఆ చిత్ర దర్శకుడు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే శివ కందుకూరి నటించిన 'చాయ్ వాలా' సినిమాకు కూడా సెన్సార్ కష్టాలు తప్పలేదు. ఈ టైటిల్ వాడకూడదని బోర్డు పట్టుబట్టడంతో, చిత్ర యూనిట్ తమ వర్కింగ్ టైటిల్ అయిన 'నవాబ్ కేఫ్'ను ఖరారు చేసింది. తండ్రీ కొడుకుల మధ్య సాగే ఈ ఎమోషనల్ డ్రామా ఫిబ్రవరి 20న కొత్త పేరుతో థియేటర్లలోకి రానుంది. చిన్న సినిమాలకు టైటిల్ అనేది బ్రాండింగ్‌లో కీలక పాత్ర పోషిస్తుంది. ఇలాంటి సమయంలో సెన్సార్ బోర్డు నిబంధనలు చిన్న నిర్మాతలకు భారంగా మారుతున్నాయి.

## మార్చిలో రానున్న ఉస్తాద్ భగత్ సింగ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న భారీ మాస్ ఎంటర్‌టైనర్ ఉస్తాద్ భగత్ సింగ్ విడుదలకు సన్నద్ధమవుతోంది. ఇప్పటికే ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాలో రాశి ఖన్నా, శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తుండగా, మాస్ కమర్షియల్ చిత్రాలకు కేరాఫ్ గా ఉన్న ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. సంగీత బాధ్యతలను రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ చేపట్టారు. మార్చి 26న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే




అధికారికంగా ప్రకటించారు. సినిమా విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రమోషన్ కార్యక్రమాలను చిత్రబృందం మరింత వేగవంతం చేసింది. ఇటీవల విడుదలైన 'దేఖ్ లేంగే సాలా' లిరికల్ వీడియో అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. సోషల్ మీడియాలో ఈ పాటకు భారీ స్పందన లభించగా, అనేక మంది అభిమానులు వాట్సాప్ స్టేటస్‌లుగా కూడా పెట్టుకున్నారు. పవన్ కళ్యాణ్ మాస్ స్క్రీన్ ప్రెజెన్స్‌కు దేవిశ్రీప్రసాద్ అందించిన ఎనర్జిటిక్ బీట్‌లు జత కావడంతో ఈ సాంగ్ ట్రెండింగ్‌లో నిలిచింది. మొదటి పాట సూపర్ హిట్ కావడంతో సినిమా మీద హైప్ మరింత పెరిగింది. ఇప్పటికే మొదటి సాంగ్ సక్సెస్ కావడంతో రెండో పాట కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో చిత్రబృందం 'ఆరా ఆఫ్ ఉస్తాద్' అనే రెండో సాంగ్‌ను ఈ నెల 22న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రకటనతో పాటు విడుదల చేసిన పోస్టర్ ప్రత్యేక డిజైన్‌తో ఉండి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పవన్ కళ్యాణ్ స్టైలిష్ లుక్, మాస్ అటిట్యూడ్ పోస్టర్‌లో హైలైట్ కావడంతో అభిమానుల్లో ఉత్సాహం మరింత రెట్టింపైంది. గతంలో పవన్ కళ్యాణ్ ? హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వచ్చిన గబ్బర్ సింగ్ బ్లాక్‌బస్టర్ విజయాన్ని సాధించిన సంగతి తెలిసిందే. ఆ చిత్రం బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించి పవన్ కెరీర్‌లో ప్రత్యేక స్థానం సంపాదించింది. అదే కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటంతో 'ఉస్తాద్ భగత్ సింగ్' కూడా మాస్ హిట్ అవుతుందనే నమ్మకం అభిమానుల్లో బలంగా కనిపిస్తోంది.

## గ్రామ సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లకు ప్రమోషన్లు కల్పించాలని జెసికి వినతి



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 16:**
గ్రామ సచివాలయం పరిధిలో పనిచేసే డిజిటల్ అసిస్టెంట్ లకు ప్రమోషన్లు కల్పించాలని ఏపీ గ్రామ సచివాలయం గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎంపీ మస్తాన్ మరియు కడప జిల్లా సచివాలయ ఉద్యోగుల సంఘం జేఏసీ చైర్మన్ చిన్న మస్తాన్ లు సోమవారం కడపలోజాయింట్ కలెక్టర్ కు వినతిపత్రంఅందించారు.
ఉద్యోగుల సంఘ గురించి జెసి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఉమ్మడి 13 జిల్లాల్లో ఉమ్మడి కడప జిల్లా తప్ప మిగతా ఉమ్మడి 12 జిల్లాలలో డిజిటల్ అసిస్టెంట్ ల ప్రమోషన్ ఛానల్ ఇవ్వడం జరిగింది. మరియు 12 ఉమ్మడి జిల్లాలలో డిజిటల్ అసిస్టెంట్లకు ప్రమోషన్ కూడా ఇవ్వడం జరిగింది. కేవలం ఉమ్మడి కడప జిల్లా పరిధిలోని డిజిటల్ అసిస్టెంట్లకు మాత్రమే ప్రమోషన్ ఇవ్వలేదు. ఈ విషయం మీద జెసి ని సోమవారం కడప గ్రామ వార్డు సచివాలయం గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరపున రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. దీనికి జెసి సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కారం చేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఏపీ గ్రామ సచివాలయం గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎంపీ మస్తాన్ మరియు కడప జిల్లా సచివాలయ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ చిన్న మస్తాన్ మరియు జిల్లాలోని డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొనడం జరిగింది

## ఐలాపురం వెంకయ్య మృతి తీరని లోటు
### బి సి చైతన్య సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిటికిన రమేష్




**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 16,**
బీసీ ఉద్యమ నేత, శాసనమండలి మాజీ సభ్యులు ఐలాపురం వెంకయ్య మృతికి బీసీ చైతన్య సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిటికెన రమేష్ ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపం తెలిపారు. సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఐలాపురం వెంకయ్య ఆయన రాజకీయ జీవితంలోనూ ప్రజా జీవితంలోనూ అజాతశత్రువుగా ఉన్నారని, సమాజంలో ఉన్న అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు వెళ్లారని, ఆయన మృతి బీసీ సామాజిక వర్గాలకే తీరనిలోటని పేర్కొన్నారు, నేటి రాజకీయ నాయకులు వెంకయ్య మార్గంలో నడవాలని విలువల పాటించాలని అన్నారు.

## మైనార్టీల సంక్షేమానికి 300 కోట్లు కేటాయించడం పట్ల హర్షం



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 16:**
బడ్జెట్ లో ప్రధాన మంత్రి జన్ వికాస్ యోజన ద్వారా రాష్ట్ర మైనార్టీ ల సంక్షేమా నికి 300కోట్లు కేటాయించి నందుకు ప్రభుత్వానికి ఒంటిమిట్ట మండల మైనార్టీ అధ్యక్షుడు ఎస్. గఫార్ రహిమాన్ కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం సంక్షమ పథకాల అమలులో మైనార్టీలకు పెద్ద పీట వేస్తోశీదని తెలిపారు. ఒంటిమిట్ట లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో సోమవారం విలేకరులతో మాట్లాడారు ఉర్దూ భాషాభి వృద్ధికి 7.78కోట్లు, ఉర్దూ ఘర్, ఉర్దూ గ్రంధాలయాల అభివృద్ధి కి 2.85కోట్లు మైనార్టీ నిరుద్యోగుల శిక్షణకు 3.97కోట్లు కేటాయించారు. తల్లికి వందనం పథకాన్ని 15శాతం మైనార్టీ లకు వర్తింపజేస్తున్నారని గఫార్ రహిమాన్ పేర్కొన్నారు

## మహా శివరాత్రి సందర్భంగా పట్టిసీమలోని శ్రీ వీరేశ్వర స్వామి వారిని మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొన్న
### ఏపి స్పోర్ట్స్ అధారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, విజయ నాయక్ దంపతులు







**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 16,**
మహా శివరాత్రి సందర్భంగా పట్టిసీమలోని శ్రీ వీరేశ్వర స్వామి వారిని మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏపి స్పోర్ట్స్ అధారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, విజయ నాయక్ కుటుంబ సమేతంగా పట్టిసీమకు విచ్చేశారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ అధికారులు, అర్చకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శాప్ డైరెక్టర్ జగదీశ్వరి మాట్లాడుతూ... మహా శివరాత్రి పర్వదినం ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించేదని, భక్తి మార్గంలో నడిచే ప్రతి ఒక్కరికి స్వామివారి అనుగ్రహం కలగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సుభిక్షాలు కలగాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలయ ఈవో సిహెచ్ లక్ష్మి శాప్ డైరెక్టర్ జగదీశ్వరి, విజయ నాయక్ దంపతులను సాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు జేష్ఠ రామకృష్ణ, పట్టిసీమ నాయకులు మాదేపల్లి కృష్ణ, గ్రామ కమిటీ అధ్యక్షులు పూడి సత్యనారాయణ, హరి, జనసేన నాయకులు లోవిశెట్టి వీరబాబు, నంగినిడి సత్యనారాయణ, జనసేన మండల ప్రధాన కార్యదర్శి మాదేపల్లి అచ్చన్న దొర, రామానుజపురం గ్రామ కమిటీ అధ్యక్షులు యర్రమళ్ళ రాజు, కొయ్యలగూడెం ఎమ్మార్వో నల్లిమిల్లి నాగరాజు, వీఆర్వో సుబ్బారావు, మీడియం కన్నపరాజు దొర, పోతరాజు నరేష్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.


## నిర్మాత, హీరోలను సన్మానించిన యనమల మదన్మోహన్ మరియు టిడిపి శ్రేణులు



**లక్కీరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్: ఫిబ్రవరి 16**
లక్కీరెడ్డిపల్లి మండలానికి చెందిన దేవగుడి సినీ నిర్మాత అబ్బ వరం ప్రవీణ్ కుమార్ రెడ్డి, జగన్నాథ్ సినిమా హీరో పీలం భరత్ కుమార్ (రాయలసీమ భారత్ )ను అనంతపురంలో వెలసిన శ్రీ గంగమ్మ తల్లి దేవస్థానంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు యనమల మదన్ మోహన్ దుశ్యాలవ తో, పుష్పగుచ్చం లతో ఇద్దరని సన్మానించారు.
ఈ సందర్భంగా మదన్ మోహన్ మాట్లాడుతూ... మండలంలోని కాకులవారం గ్రామం ముని రెడ్డి గారి పల్లెకు చెందిన నిర్మాత అబ్బవరం ప్రవీణ్ కుమార్ రెడ్డి, హీరో పీ లం భరత్ లు మన ప్రాంత వాసులు ఉండడం మనకెంతో గర్వించదగ్గ విషయమని ఇంతకంటే మంచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశ భవాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముదిరాజ్ అధికార కమిటీ సభ్యులు మండ్ల రామాంజనేయులు, టిడిపి సీనియర్ నాయకులు కావిలి ఆంజనేయులు, గంగమ్మ ఆలయ కమిటీ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు సగబాల నాగభూషణం, టిడిపి సీనియర్ నాయకులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు

## భారత స్కౌట్స్ మరియు గైడ్స్ యూనిట్లను ప్రతి పాఠశాలలో స్థాపించాలి
### శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల విద్యాశాఖాధికారి జె. సురేష్ బాబు

**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 16,**
ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఉన్నత పాఠశాలలలో స్కౌట్ మాస్టర్ గా వ్యవహరిస్తున్న పురుష ఉపాధ్యాయులకు, గైడ్ కెప్టెన్ గా వ్యవహరిస్తున్న మహిళా ఉపాధ్యాయులకు "భారత స్కౌట్స్ మరియు గైడ్స్"యూనిట్ ను ప్రతి పాఠశాలలో స్థాపించడానికి మరియు నిర్వహించడానికి అవసరమైన విధి విధానాలు మరియు మెళుకువలపై జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, పరింపూడి నందు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల విద్యాశాఖాధికారి జె. సురేష్ బాబు తెలియజేశారు. బాలబాలికలలోదేశభక్తిని,క్రమశిక్షణను పెంపొందించ డం, వారిని సమాజ సేవకులుగా తీర్చిదిద్దడం , విద్యార్థులలో స్నేహశీలత, సహనం, ఉత్సాహం, పట్టుదల పెంపొందింప చేయడం భారత స్కౌట్స్ మరియు గైడ్స్ యొక్క లక్ష్యాలని, ఆ లక్ష్యాలను సాధించుటలోప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు స్కౌట్ మాస్టర్స్, గైడ్ కెప్టెన్ లు బాధ్యత తీసుకోవాలని శిక్షణార్థులకు నిర్దేశించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్ గా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గవరవరం ఉపాధ్యాయులు ఏం. ప్రసాద్, ఎస్. షాలిని లు వ్యవహరించగా,బాలికలపాఠశాలప్రధానోపాధ్యాయు రాలు యెన్. ఉమాదేవి, జన్రా లు సి. హెచ్. రమణ, ఎన్. లక్ష్మి లు పాల్గొన్నారు.





## సమగ్రాభివృద్ధికి దారితీసే బడ్జెట్ ఎమ్మెల్యే చిర్రి.బాలరాజు హర్షం

**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 16,**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం జీలుగుమిల్లి మండలంలోని గడ్డమనగు గార్డెన్స్ జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజల ఆశయాలను ప్రతిబింబించిందని పేర్కొన్నారు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని అన్నారు. అసెంబ్లీలో సంబంధిత శాఖ మంత్రి పయ్యావుల కేశవులు గారు బడ్జెట్‌ను సమగ్రంగా ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు.





**బడ్జెట్ ప్రధాన అంశాలు :**

9 విద్య & నైపుణ్యాభివృద్ధి
ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల మెరుగుదల
ఉన్నత విద్యలో సీట్ల పెంపు
పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ సెంటర్లు
డిజిటల్ లెర్నింగ్ సదుపాయాల విస్తరణ

9 వైద్య రంగం
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అప్‌గ్రేడ్
జిల్లా ఆసుపత్రుల్లో ప్రత్యేక వైద్య విభాగాలు
పేదలకు ఉచిత వైద్య సేవల విస్తరణ
వైద్య సిబ్బంది నియామకాలు

9 వ్యవసాయం & సాగునీరు
రైతులకు పంట మద్దతు ధర బలోపేతం
సాగునీటి ప్రాజెక్టులకు అధిక నిధులు
డ్రిప్ & స్ప్రింక్లర్ పద్ధతులకు సబ్సిడీలు
గోదాముల నిర్మాణం, కోల్డ్ స్టోరేజ్ సదుపాయాలు

9 పోలవరం ప్రాజెక్టు
నిర్మాణ వేగవంతానికి ప్రత్యేక నిధులు
పునరావాస & పునరావస్థాపనకు కేటాయింపులు
ఏజెన్సీ ప్రాంతాల మౌలిక సదుపాయాల అభివృద్ధి

9 రాజధాని & పట్టణాభివృద్ధి
రాజధాని మౌలిక వసతుల అభివృద్ధి
స్మార్ట్ సిటీ ప్రాజెక్టులకు నిధులు
పట్టణాల్లో డ్రైనేజీ, తాగునీటి పథకాలు

9 గిరిజన & సామాజిక సంక్షేమం
గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, విద్య, వైద్య సదుపాయాలు
ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ప్రత్యేక పథకాలు
మహిళా సాధికారతకు ఆర్థిక సహాయం
స్వయం ఉపాధి గ్రూపులకు ప్రోత్సాహం

9 యువత & ఉపాధి
స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు
స్టార్టప్‌లకు ఆర్థిక ప్రోత్సాహం
పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహకాలు
ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ

9 మౌలిక సదుపాయాలు
గ్రామీణ రహదారుల నిర్మాణం
తాగునీటి పథకాలు
గృహ నిర్మాణ పథకాలు
విద్యుత్ సరఫరా ద్వారా

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూ పెట్టుబడులను ఆకర్షించే విధంగా ఈ బడ్జెట్ రూపుదిద్దుకుందని ఎమ్మెల్యే వివరించారు.
పోలవరం నియోజకవర్గ ప్రజల తరపున రాష్ట్ర ప్రభుత్వానికికృతజ్ఞతలు తెలియజేస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకురావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, కొయ్యలగూడెం మండల అధ్యక్షుడు తోట రవి, మాదేపల్లి శ్రీనివాస్, నాలి శ్రీనివాస్,నూకల శ్రీనివాస్,శివకుమార్, వంశీ మరియు ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు చింతలపూడి మండలం గ్రామ రెవెన్యూ అధికారులు మరియు వీఆర్ఏలు గ్రామ సర్వేలు నిరసన

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఫిబ్రవరి 16**
ది 16.02.2026 నుండి ది 19.02.2026 వరకు లంచ్ అవర్ లో అన్ని తహసీల్దార్ కార్యాలయాలు వద్ద vro లు, vs లు, vra లు నిరసన కార్యక్రమం చింతలపూడి వీఆర్వో ఈఆర్ఏ చేపట్టడం జరిగింది.
రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర సంఘం పిలుపుమేరకు వీఆర్వోలపై పని ఒత్తిడితో మా విఆర్వోలు యాక్సిడెంట్లుపాలవడం,కొంతమంది ఆత్మహత్యలకు పాలవడంతో అధికారుల వైఖరిపై రాష్ట్ర సంఘంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఈరోజు రాష్ట్రంలోని అన్ని తాహసిల్దార్స్ కార్యాలయలవద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపడుతున్నాము. అలాగే చనిపోయిన వీఆర్వోలకుసంతాపం తెలియజేస్తూ, వారి కుటుంబాలకు సంఘీభావంగా ఉంటామని తెలియజేస్తూ, రాష్ట్రంలో పనిచేస్తున్న వీఆర్వోలు ఎవరు కూడా ఆందోళన చెందవద్దు అని ఎవరు ఎటువంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారులసంఘం. మీకుఅండగాఉంటుందనితెలియజే యడానికి ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అలాగే రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో రెవిన్యూ, జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారులలో సమన్వయం లేకపోవడం వల్ల గ్రౌండ్ లెవెల్ పనిచేస్తున్న మా గ్రామ రెవెన్యూ అధికారులుతీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. డిపార్ట్మెంట్ జాబ్ చార్ట్ ప్రకారం ఏ జాబ్ చార్ట్ ప్రకారం విధులు నిర్వహించాలో కూడా స్పష్టత లేకుండా ఒకేసారి అన్ని విధులు చేయాలని ఒకపక్క రెవెన్యూ, మరోపక్క జిఎస్డబ్ల్యూఎస్ అధికారులు ఎవరికి వారు, వారు చెప్పిన పని చేయాలని ఒత్తిడి చేయడంతో చాలామంది వీఆర్వోలు తీవ్ర పని ఒత్తిడితో ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యలపై ఇప్పటికే మా రాష్ట్ర ఉన్నత అధికారుల దృష్టికి మా గ్రామ రెవెన్యూ అధికారుల సమస్యలు పరిష్కరించాలని తెలియజేసిన ఎటువంటి న్యాయం చేయలేదని అందువల్లనే రాష్ట్ర సంఘంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఆందోళన కార్యక్రమంలో భాగంగా జనవరి 12వ తేదీ నుండి వర్క్ టూ రూల్ అమలు



చేయాలని రాష్ట్ర సంఘం నిర్ణయం మేరకు ఉన్నతాధికారులకు తెలియజేసి రాష్ట్ర వ్యాప్తంగా వర్క్ టూ రూల్ అమలు చేస్తూ ఉంటే కావాలని కొంతమంది అధికారులు షోకాజ్ నోటీసులు ఇవ్వడం బలవంతంగా రాత్రులు, పగలు టైం తో సంబంధం లేకుండా సెలవు రోజులు, పండుగ రోజుల్లో, కూడా పనిచేయాలని ఒత్తిడి చేయడం జరుగుతుంది. ఈ విధంగా మా గ్రామ రెవెన్యూ అధికారులను ఇబ్బందులకు గురి చేస్తున్నందున, వర్క్ టూ రూల్ అమలు చేస్తామని అప్పటికి అధికారులు స్పందించకపోతే, రాష్ట్ర సంఘ నిర్ణయం మేరకు ఏ కార్యచరణకు పిలుపునిచ్చిన చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాము రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి నెల ఒకటో తేదీన ఆదివారం, సెలవు రోజు, వస్తే ముందు రోజే పెన్షన్లు పంపిణీ కార్యక్రమం పెట్టడం తర్వాత సెలవు రోజున సెలవు తీసుకునే లాగా ముఖ్యమంత్రి చెబుతూ ఉంటే రోజువారి విధులు సర్వేలు విషయంలో అధికారులు మాత్రం టైం తో సంబంధం లేకుండా రాత్రులు, పగలు, సెలవు రోజులు, పండుగ రోజుల్లో, కూడా విధులు చేయాలని ఒత్తిడి చేయడం చూస్తూ ఉంటే కావాలని ఉద్యోగులను కూటమి ప్రభుత్వానికి దూరం చేయడానికి కుట్ర జరుగుతుందని, అలాగే గత ప్రభుత్వంలో జరిగిన రీ సర్వేలో, పాస్ పుస్తకాలలో జరిగిన తప్పులు విషయంలో సరి చేయకుండా మరల అవే పుస్తకాలు ఇవ్వడం వల్ల రైతులకు ఉపయోగం లేదని మా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం. జనవరి 10వ తేదీనప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు వెంటనే తప్పులు తడకలుగా ఉన్న పాస్ పుస్తకాలు పంపిణీ నిలుపుదల చేసి తప్పులను సరి చేసిన తర్వాతే రైతులకు ఇబ్బంది లేకుండా కొత్త పాస్ పుస్తకాలు రైతులకు ఇవ్వాలని ఒక మంచి ఆలోచనతో ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకుని అధికారులను ఆదేశిస్తే ముఖ్యమంత్రి ఆశయాలు కూడా నెరవేరకుండా, వీఆర్వోలకు రైతుల నుండి సమాచారం తీసుకోవడానికి, తప్పులు సరి చేయడానికి, కావలసిన టైం ఇవ్వకుండా మరల అధికారులు గత ప్రభుత్వంలో జరిగిన తప్పుల్ని సరిగ్గా సరి చేయకుండా మరల మాతో తప్పులు చేయించి రైతులకు తప్పులు తడకలుగా పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తే రైతులు కూటమి ప్రభుత్వాన్నికూడా విమర్శించడం జరుగుతుంది. మరియు విఆర్ఓలను కూడా దోషులుగా చూడడం జరుగుతుంది. అందువలన గ్రౌండ్ లెవెల్ లో ఉన్న వాస్తవ పరిస్థితులను తెలుసుకొని రీ సర్వే , మరియు రీ సర్వే జరిగిన గ్రామాల్లో పాస్ పుస్తకాలు కరెక్ట్ గా రైతులకు అందజేయాలంటే వీఆర్వోలకు, సర్వేర్లుకు కావలసిన సమయం ఇచ్చే విధంగా ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని తెలియజేస్తున్నాముఅలాగే మా సమస్యలపై కూడా వెంటనే మాతో చర్చించి మా సమస్యలు పరిష్కారానికి కూడా కృషి చేయాలని ముఖ్యమంత్రి కోరుచున్నాము.

## నేత్ర పర్వంగా శివయ్య గ్రామోత్సవం.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 16 ద్వారకాతిరుమల.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన క్షేత్రపాలకునిగా విరాజిల్లుతున్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామివారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా స్వామివారి గ్రామోత్సవం సోమవారం నేత్రపర్వంగా జరిగింది. ముందుగా ఆలయ అర్చకులు స్వామి, అమ్మవార్లను శేష వాహనంపై కొలువు దీర్చి విశేష పుష్పలంకారాలు చేసి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్వామికి హారతి ఇచ్చి గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. క్షేత్ర పురవీధుల్లో భక్తులు దర్శించి తరించారు. స్వామివారి గ్రామోత్సవం కనుల పండువగా జరిగింది. ఉదయం వేద పారాయణ, స్వామివారి అభిషేకములు, అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు.



# ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం.





**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 16 ద్వారకాతిరుమల.**

గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు, మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ ఆదేశాల మేరకు ద్వారకాతిరుమల మండలం రామన్నగూడెం గ్రామ పంచాయితీ దేవినేని వారి గూడెం ఎస్సీ కాలనీలో ఆదివారం రాత్రి గ్రామ తెలుగుదేశం పార్టీ సమావేశం నిర్వహించారు. గ్రామ పార్టీ అధ్యక్షులు కమ్మ సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా సత్యనారాయణ, రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఏపూరి దాలయ్య, రామన్నగూడెం సొసైటీ చైర్మన్ బొబ్బ రాము విచ్చేశారు. ఎన్నో ఏళ్ల కలగా ఉన్న ఎస్సీ కాలనీకి సిసి రోడ్డు నిర్మాణానికి రూ. 90 లక్షల నిధులు మంజూరు చేసిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు చిత్రపటానికి గ్రామ డ్వాక్రా మహిళలు పాలాభిషేకం చేసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల తెలుగు రైతు అధ్యక్షులు పాకలపాటి మాణిక్యాలరావు, మండల ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్, గ్రామ పార్టీ కార్యదర్శి పెండ్లి విజయ్ బాబు , నంగేడ్ల వెంకటేశ్వరరావు, గుణ్ణం రవి, గ్రామ పార్టీనాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శివపార్వతుల కల్యాణం





**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 16 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామివారి ఉపాళయమైన క్షేత్రపానుకునిగా విరాజిల్లుతున్న శ్రీ భ్రమరాంబమల్లేశ్వర స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా శివపార్వతుల కల్యాణం ఆదివారం అర్ధరాత్రి కన్నుల పండువగా జరిగింది. పరమేశ్వరుడికి యజ్ఞోపవీతధారణ పర్వాలు జరిపిన అర్చకులు జీలకర్రబెల్లం, కన్యాదానతంతు నిర్వహించారు. వేదపండితులు నిర్ణయించిన సుముహూర్తంలో అమ్మవారి మెడలో పరమేశ్వరుడు మాంగల్యధారణ చేశారు..సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన స్వామివారి కల్యాణాన్ని వందలాది మంది భక్తులు తిలకించి తమ్మయత్వం పొందారు. శివనామ స్మరణ చేస్తూ కల్యాణ తంతును కనులారా వీక్షించారు. ఆలయంలో అర్ధరాత్రి ఘనంగా లింగోద్భవకాల అభిషేకం నిర్వహించారు.

# మానవతా సంస్థ ఆధ్వర్యంలో గంగమ్మ జాతరలో ఉచిత మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 16**



లక్కిరెడ్డిపల్లి మండలంలో అత్యంత వైభవంగా కన్నుల పండుగగా భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారంగా వీరాజిల్లుతున్న శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి జాతర 18 19 న జిల్లా నలుమూలల నుంచి వస్తున్న భక్తులకు ఎండ వేడిమికి దాహార్తి తీర్చడం కోసం ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా మానవతా ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని లక్కీరెడ్డిపల్లి మానవతా సంస్థ అధ్యక్షుడు టి ఉమాపతి రెడ్డి, చైర్మన్ ఏఎస్ బాలసుబ్రమణ్యం తెలిపారు వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది లానే దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సహకరించిన దాతలందరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేసారు గంగమ్మ తల్లి దర్శనం అనంతరం గుడి నుండి బయటికి వస్తున్న స్థలంలో ఏర్పాటు చేయడం అయినదని గంగమ్మ భక్తులు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు.

# కొమరోలులోని మదరసా ఫాతిమతుజ్జోహర (రజి) నిస్వాన్ లో జల్సా నిర్వహణ



**కొమరోలు, ఫిబ్రవరి 16 ,(జనసముద్రం న్యూస్)**

మార్కాపురం జిల్లా కొమరోలు లోని ఇస్లాం పేటలో గల మదరసా ఫాతిమతుజ్జోహర (రజి) నిస్వాన్ లో జల్సా కార్యక్రమం ఘనంగా జరిగింది. మదరసాలో ఈ ఏడాది 40 మంది విద్యార్థులు ఉర్దూ పాఠాలు నేర్చుకుంటూ తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషలలో శిక్షణ పొందుతున్నారు. వారికి హాఫిజ్ షేక్.అబ్దుల్ హమీద్ సతీమణి (ఆలిమా) గత ఏడు సంవత్సరాలుగా శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థులకు ఖురాన్ పఠనం తో పాటు ఉర్దూ పాఠాలు ,నమాజులు చదవడం, అల్లా కృపకు పాత్రులు కావటం, ఉపన్యాసాలు చేయడం, ఖసీదాలు నేర్చుకోవడం లాంటి వాటిపై శిక్షణ ఇస్తున్నారు. ప్రతి సంవత్సరం రంజాన్ మాసానికి ముందు మదరసా జల్సా నిర్వహించడం సాంప్రదాయంగా వస్తున్నది. ఈ జల్సా కార్యక్రమానికి కొమరోలు మండలం మత పెద్దలతో పాటు ఇతర జిల్లాల మత పెద్దలు ఆధ్యాత్మిక గురువులు పాల్గొని ఉపన్యసించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తాము నేర్చుకున్న అంశాలను, శిక్షణ పొందిన అంశాలను ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులకు మత గురువులు అవార్డులను అందజేశారు.

# ఇల్లు దగ్ధమైన వారికి ఇల్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 16 ద్వారకాతిరుమల.**

ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురం గ్రామంలో ఇటీవలే విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఒక పూరి గుడిసె పూర్తిగా దగ్ధమైంది.నిలువ నీడలే ఆ కుటుంబానికి అండగా నిలవాలని తెలుగుదేశం పార్టీ నాయకులకు ఆదేశాలు జారీచేసిన ఎమ్మెల్యే ఆదేశాలను పాటించిన నాయకులు వారికి అండగా నిలబడ్డారు. హౌసింగ్ అధికారులతో మాట్లాడి వెంటనే వారికి పక్కా గృహ నిర్మాణానికి మంజూరు ఇప్పించాలని ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు.

ఆదేశాల మేరకు సోమవారం హౌసింగ్ ఏఈ వెంకటేశ్వరరావు, పక్కా గృహ నిర్మాణానికి మంజూరు పత్రాన్ని స్థానిక ద్వారకాతిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ కొయ్యలమూడి వెంకట సరిత రామ్మోహన్ రావు ,గ్రామ పార్టీ అధ్యక్షులు ఘంట శ్రీనివాసరావు,మండల ఐ టి డి పి అధ్యక్షులు ఏపూరికిషోర్ , సీనియర్ నాయకులు ఆచంట సత్యనారాయణ ,కానుమిల్లి విష్ణు, ఇంజనీర్ అసిస్టెంట్ భ్రమర , పెండ్లి రామకృష్ణ , చిలకా రత్తయ్య ,కొత్తపల్లి శ్రీను , జాలాది వెంకటేష్ , కొయ్యలమూడి రాజా తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ సహకార సంఘ ఉద్యోగుల నిరవధిక సమ్మె

**రాయచోటి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 16**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక జేఏసీ ఆధ్వర్యంలో రాయచోటి నియోజకవర్గం లో ఉండే అన్ని మండలాల్లోని సహకార సంఘాల ఉద్యోగులు

మరియు రేష్ట్రం లోని అన్ని సహకార సంఘాల ఉద్యోగస్తులు డిసెంబర్ 5 తారీకు నుండి దశల వారి ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరిగింది సహకార సంఘం ఉద్యోగస్తుల న్యాయమైన డిమాండ్ల కోసం దశల వారి పోరాటం చేసినప్పటికీ యాజమాన్యం ప్రభుత్వం దగ్గర నుంచి దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం పై ఎటువంటి స్పష్టమైన హామీలు రాకపోవడం వల్ల 16 ఫిబ్రవరి నుండీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2051 సహకార సంఘాలు నిరవధిక సమ్మె కు సిద్ధమైనవి.

సమస్యలు సానుకూలంగా పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని తదుపరి ఉదృతకు ఆమరణ నిరాహార దీక్ష కూడా చేపడతామని మీరు అడిగే డిమాండ్లు న్యాయబద్ధమైనవనవి.





గత చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంలో 2019 లో జీవో నెంబర్ 36 ను చివరి క్యాబినెట్లో ఆమోదించటం జరిగినది తదుపరి ప్రభుత్వం మారడం వల్ల ఆ జీవో 36 అమలు నోచుకోలేదు.

ఇప్పుడు వెంటనే ఆ జీవో ని అమలు చేయాలి.

అలాగే 2019, 2024 రెండు పీఆర్సీలను కమిటీ వేసి ఐఆర్ వెంటనే రిలీజ్ చేయాలి.

2019తర్వాత సహకార సంఘాలలో పనిచేయుచున్న ఉద్యోగస్తులు అందరిని పర్మినెంట్ ఉద్యోగస్తులుగా గుర్తించాలి.

ప్రభుత్వ ఉద్యోగస్తుల వలె వయోపరిమితిని 60 నుండి 62 సంవత్సరాలు కు పెంచాలి.

రిటైర్మెంట్ అయ్యే వారికీ చట్ట ప్రకారం గ్రాట్యూటిని ఇవ్వాలి.

ఉద్యోగస్తులజీతముద్యూటుపద్దు నుండీ తొలగించాలి.

డిమాండ్స్ అన్నిటిని కూడా సానుకూలంగా పరిశీలించాలని అమలు చేయాలని వెంటనే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సహకార సంఘాలలో జరుగుతున్న సమ్మెకు రైతన్నలకు చాలా ఇబ్బందిగా మారబోతుందని దయచేసి వెంటనే సమస్యలు పరిష్కరించి జరగబోవు సమ్మెను ఆపేటట్టుగా చర్యలు తీసుకోవాలని కోరుచున్నామము.

# రాష్ట్ర అభివృద్ధిని, ప్రజా సంక్షేమాన్ని జోడెద్దుల బండిలా పరుగులు పెట్టించడమే

## కూటమి ప్రభుత్వ లక్ష్యం : యాగంటి

**జనసముద్రంన్యూస్, మాచర్ల టౌన్, ఫిబ్రవరి 16 :**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో సోమవారం విలేకర్లసమావేశంలో మాచర్ల పట్టణ టీడీపీ సీనియర్ నాయకులు, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు మాట్లాడుతూ... 2026- 27 బడ్జెట్ మొత్తం సంక్షేమం, అభివృద్ధి మరియు సంపద సృష్టికి ప్రాధాన్యతను ఇస్తూ బడ్జెట్ను ప్రవేశపెట్టారని, ఈ బడ్జెట్ స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించడానికి ఉపయోగపడేలా ఉందని అన్ని రంగలకు

ఊతమిచ్చేలా బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ది అని వెల్లడించారు.

రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్ గా తయారు చేయడానికి దాదాపు 30 వేల కోట్లు కేటాయించడం జరిగిందని, ఉత్తరాంధ్రకు పది జిల్లాల అభివృద్ధి నడిపించుట కొరకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగిందని, విశాఖపట్నం కి అంతర్జాతీయ ఐటి దిగ్గజాలు, డేటా సెంటర్ అలాగే అంతర్జాతీయ భోగాపురం విమానాశ్రయం నిర్మించడం జరిగిందని, అలాగే నూతన కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలతో విశాఖపట్నం తో పాటు ఉత్తరాంధ్ర అభివృద్ధి కొరకు భారీగా నిధులు కేటాయించడం జరిగిందని వెల్లడించారు.

వ్యవసాయ రంగానికి కూడా భారీగా నిధులు కేటాయించి వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చి యువతను కూడా వ్యవసాయం వైపు ఆకర్షించేలా



లాభదాయ వృత్తిగా మార్చటానికి పెట్టిన బడ్జెట్ అని వెల్లడించారు.

అలాగే బీసీల సంక్షేమానికి 51,000 కోట్లు మరియు ఎస్సీ సంక్షేమానికి 21,000 కోట్లు ఎస్టీ సంక్షేమానికి 1000 కోట్లు మరియు మైనార్టీ వర్గాలను ఆదుకోవడానికి 6000 కోట్లు ఈ బడ్జెట్లో కేటాయించడం ద్వారా అన్ని వర్గా ప్రజలకు న్యాయం చేకూరుస్తుందని వెల్లడించారు. ఈ బడ్జెట్లో పేద ప్రజల సంక్షేమానికి తక్కువ నిధులు కేటాయించారని, వైసిపి పార్టీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సంక్షేమ కార్యక్రమాలకు కేటాయించిన నిధులు కంటే రెట్టింపు సంఖ్యలో నిధులు కేటాయించిన ఘనత కూటమి ప్రభుత్వానిదని, ఇప్పటికైనా తప్పుడు ప్రచారాలు మానుకొని ప్రజలకు తప్పుడు సమాచారం ఇవ్వడం మానుకోవాలని, ప్రజలు వైసిపి పార్టీకి 11 సీట్లు ఇచ్చినందుకైనా అసెంబ్లీ సమావేశాలకు వెళ్లి బడ్జెట్ గురించి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని, వైసిపి పార్టీ అధ్యక్షుడు పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరదాలు కట్టుకొని తిరిగాడని, వైసీపీకి చెందిన నాయకులు ఎమ్మెల్యేలు కూడా కళ్ళకు గంతలు కట్టుకొని ఉన్నారని, కళ్లకు కట్టిన గంతలు తీసి రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి మరియు సంక్షేమాన్ని చూడాలని వైసీపీ పార్టీ నాయకులకు హితబోధ చేశారు. రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.6,000 కోట్లు, పోలవరం నిర్మాణానికి రూ.6,105 కోట్లు

వీబీ జీ రామ్ జీ పథకానికి రూ.8,365 కోట్లు, గృహ నిర్మాణానికి రూ.5,451 కోట్లు, ఎన్టీఆర్ వైద్య సేవకు రూ.4,000 కోట్లు.. 10 జిల్లాల పరిధితో విశాఖపట్నం ఆర్థిక ప్రాంతం అభివృద్ధికి రూ.28,000 కోట్లు,రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్కు రూ.30,000 కోట్లు ఇలా అన్ని ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం బాటలు వేసిందని యాగంటి మల్లిఖార్జునరావు సంతోషం వ్యక్తం చేశారు.

# ముదిరాజ్ సత్రంలో ఘనంగా జరిగిన మహా శివరాత్రి పర్వదినం

**జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 16;**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని నంద్యాల జిల్లాలో గల శ్రీశైలం దేవస్థానంలోని శ్రీశ్రీశ్రీ పురూరవ వంశ ముదిరాజ్ తెనుగు (కోలి ) నిత్యాన్నదాన సమాజంలో మహాశివరాత్రి పర్వదినం ఘనంగా జరిగింది. ముదిరాజ్ సమాజాన్ని విద్యుత్ దీపాలతో, భక్తులకోసం రకరకాల టెంట్లు వేసి సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసారు. ముఖ్య అతిథిగా ఒడిస్సాలోని పూరి జగన్నాథ్ ఆలయ పూజరి ప్రణయ కాంత్ మిశ్రా ని ఆహ్వానించి ఆధ్యాత్మిక శ్లోకాలు, భగవద్గీత ముఖ్య ఘట్టాలను ముదిరాజ్ బంధువులకు వినిపించడం జరిగింది. మహాశివరాత్రి మూడు రోజుల్లో 22 వేల మందికి పైగా ముదిరాజ్ బంధువులు సందర్శించారు.

ఈ సందర్భంగా ఎవరికి అనారోగ్య సమస్య రాకుండా ఫుడ్ సెక్యూరిటీ ఆఫీసర్ తో ప్రతి పదార్థాన్ని పరీక్షించిన తరువాత ఉదయం గుగ్గిళ్ళు ప్రసాదం





దగ్గరనుండిరాత్రిభోజనంవరకుభక్తులకుఅందించారు. మహాశివరాత్రి నాడు జాగరణ చేస్తే మహా పుణ్యం అని, తెల్లవారుజాము వరకు సమాజంలో మహాదేవుడి నామ స్మరణతో మారుమోగింది. వివిధ రకాల సాంస్కృతిక కార్యమాలు ఏర్పాటు చేశారు.



ముదిరాజ్ సమాజాన్ని సందర్శించిన భక్తులు ఇంత మంచి ఏర్పాటు చేసిన ముదిరాజ్ సమాజం కమిటీ వారికీ ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రణయ కాంత్ మిశ్రా ను ముదిరాజ్ బంధువులు అందరూ కలిసి సన్మానించటం జరిగింది.

# ఆధ్యాత్మిక కాంతులతో అలరించనున్న సాయినాధుని 21వ మహోత్సవాలు





**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి, ఫిబ్రవరి:16**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో విరాజిల్లుతున్న ఆంధ్రా షిర్డి సాయినాధుని మందిరంలో 21వ వార్షికోత్సవ మహోత్సవాలు సందర్భంగా ఈ నెల 17వ తేదీ (అనగా రేపు మంగళవారం) భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులు కార్యక్రమం వివరాలు వెల్లడించారు.

మహోత్సవ కార్యక్రమాలులో భాగంగా ఉదయం 5.15గంటలకు కాకడ ఆరతితో ప్రారంభమవుతాయి. అనంతరం గణపతి పూజ, గణపతి హోమం నిర్వహించబడతాయి. దత్తాత్రేయ పూజ, ధుని పూజలతో ఆలయ ప్రాంగణం భక్తి గంభీరతతో మార్మోగనుంది.

ఉదయం 8 గంటలకు బాబావారి మూలవిరాటకి పంచామృతాభిషేకం నిర్వహించబడుతుంది. అనంతరం లక్ష్మీపూజ, శ్రీచక్రపూజ, శ్రీ రాజరాజేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు, గోపూజ, వివిధ హోమాలు, పూర్ణాహుతికార్యక్రమాలుశాస్త్రోక్తంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా ఆలయాన్ని ఆధ్యాత్మిక కాంతులతో ప్రత్యేకంగా అలంకరించనున్నారు.


ఉదయం 11 గంటల నుంచి భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు గ్రామ పురవీధుల్లో బాబావారి రథోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. భజనల నాదం, హారతుల వెలుగులతో గ్రామమంతా భక్తి పరవశంలో మునిగిపోనుంది.

ఈ పవిత్ర మహోత్సవాలలో భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని సాయినాధుని దివ్య కటాక్షాన్ని పొందాలని ఆలయ నిర్వాహకులు ఆహ్వానించారు.

అలాగే ఇక్కడి విచేస్తున్న భక్తులుకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా కమిటీ వారు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసాము అని తెలియజేసారు..

# పదండి గంగ జాతర కన్నుల పండుగగా జరుగుతుందట చూసొద్దాం

- భక్తుల కోరికలను తీర్చే కొంగుబంగారం గంగమ్మతల్లి
- రాయలసీమ ప్రాంతానికే తలమానికంగా విరాజిల్లుతున్న దేవత
- ఈనెల 17న చాగలగుట్టపల్లె అమ్మవారు జాగారం
- 18న నిండు తిరుణాల 19న మైల తిరుణాల


**లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 16**

భక్తుల కోరిన కోర్కెలు తీర్చుతూ కొంగుబంగారంగా విరాజిల్లుతూ, ఉన్న శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి జాతరను చూసొద్దాం పదండి కన్నుల పండగగా జరుగుతుందట, సంతానం లేని వారికి సంతానాన్ని ప్రసాదిస్తూ, భక్తుల పాలిట కల్పతరువుగా సోబిల్లుతూ, నిత్యారాధనలతో అత్యంత విశేష పూజలందుకుంటున్న శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత జాతర రాయలసీమ ప్రాంతానికే తలమానికంగా మారి ప్రతి ఏడాది మహాశివరాత్రి మరుసటి రోజున ప్రారంభమై మూడు రోజులపాటు అత్యంత వైభవంగా, లక్షలాదిమంది భక్తులతో, ప్రత్యేక అలంకరణ తో భక్తులకు దర్శనమిస్తున్న అనంతపురం గంగమ్మ జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఈనెల 17 రాత్రి చాగలగుట్టపల్లె అమ్మవారి జాగారం, 18న నిండు తిరణాల, 19న మైల తిరుణాల గ జాతరను అత్యంత వైభవోపేతంగా నిర్వహించ తలపెట్టినట్లు ఆలయ కమిటీ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు, ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు.

**ఆలయ ప్రాశస్త్యం ...**

ఈ ప్రాంత భక్తుల పాలిట కొంగుబంగారమైన శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత అనారోగ్యానికి గురైన వారికి అభయమిస్తూ, సంతానం లేని వారికి సంతానాన్ని ప్రసాదిస్తూ, భక్తుల పాలిట కల్పతరువుగా విరాజిల్లుతూ, నిత్యారాధనలతో అత్యంత విశేష పూజలు అందుకుంటున్న గంగమ్మ దేవత అమ్మవారు ఉమ్మడి కడప, అన్నమయ్య జిల్లాలోని లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామంలో కొలువుతీరి ప్రతి ఏటా లక్షలాదిమంది భక్తులతో అంగరంగ వైభవంగా జాతర జరిపించుకుంటుంది. మహాశివరాత్రి పర్వదినం ముగిసిన రెండవ రోజు నుండి జాతర ప్రారంభమవుతుంది. అమ్మవారికి పుట్టినిల్లుగా భావించే కస్తూర్రాజుగారిపల్లె గ్రామంలోని చాగలగుట్టపల్లె నుండి గంగమ్మ దేవత ఉత్సవ విగ్రహాన్ని బ్యాండు మేళాలు, సాంస్కృతిక కార్యక్రమాలు,బాణాసంచా నడుమ మద్దిరేవుల గ్రామం అప్పలరాజుగారిపల్లె, మార్లవాండ్లపల్లె, మర్రిచెట్టు, చౌటపల్లె ల మీదుగా గంగమ్మ జాతర జరిగే ప్రాంతానికి ఊరేగింపుగా తీసుకొస్తారు. దారి పొడవునా అమ్మవారికి బోనాలు సమర్పిస్తూ జంతుబలులను ఇచ్చి భక్తులు తమ మొక్కులను తీర్చుకుంటారు. చాగలగుట్టపల్లి అమ్మవారు ఉత్సవ విగ్రహం అనంతపురం గంగమ్మ దేవాలయం ప్రాంగణానికి చేరుకోగానే ఆలయ పూజారులు, ఈడిపల్లె గౌడ భక్తులు చాగలగుట్టపల్లె అమ్మవారికి కల్లు సాంగ్యం తో పూజాది కార్యక్రమాలు నిర్వహింపచేసి ఉత్సవ విగ్రహాన్ని ఆలయంలోకి తీసుకువెళ్తారు. తడి బట్టలతో సాష్టాంగ నమస్కారంతో ఉన్న సంతానం లేని మహిళలు మీదుగా చాగలగుట్టపల్లె అమ్మవారి ఉత్సవ మూర్తిని అనంతపురం గంగమ్మ ఆలయంలోకి ప్రవేశింపజేసి, ఆలయం ముందు భాగంలో అమ్మవారికి బోనాలు సమర్పించి జంతుబలులను ఇస్తారు. శిద్దుల పూజ తో శిద్దుల ప్రసాదాన్ని సంతానం లేక వరపడిన మహిళలకు అందజేస్తారు. ఇప్పటినుండి జాతర ప్రారంభమై సినిమాను పూజలతో పాటు, బండలాగుడు పోటీలు, రాత్రికి చాందిని, కుంకుమ బండ్లు తిరగడం, రాత్రికి చెక్కభజన, ఆర్కెస్ట్రా, జబర్దస్త్ టీం తో ప్రత్యేక ప్రోగ్రాం, పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చడం అమ్మవారి ఉత్సవ మూర్తిని ఊరేగింపుగా చేయడంతో నిండు తిరణాలుగా భావిస్తారు.రెండవ రోజు మైల తిరుణాల రోజున స్థానిక ప్రాంత భక్తులు అమ్మవారికి జంతుబలులను ఇవ్వడం మొక్కులు తీర్చుకోవడంతో పాటు సాయంకాలం

చాగలగుట్టపల్లె అమ్మవారు ఉత్సవ మూర్తిని తిరుగు ప్రయాణంలో అమ్మవారి ఇంటికి చేర్చడంతో తిరుణాల పరిసమాప్తం అవుతుంది.

**ఆలయ స్థల మహత్యం**

అనంతపురం గ్రామంలోని ప్యారంవాళ్లపల్లెకు చెందిన ప్యారం బుడ్డారెడ్డి తన మామిడి తోటకు కంచ వేయడానికి కంప తొడుగులు కొట్టి ఎద్దుల బండితో తరలించే ప్రయత్నంలో ఒక కంప తొడుగు ఎంత ప్రయత్నించినా కదలకపోవడంతో ఏడు గాండ్ల ఎద్దులు కట్టి ప్రయత్నించినను లాభం లేకపోయేసరికి, ప్యారం బుడ్డారెడ్డి విచార వదనంతో ఆరోజు రాత్రి ఆలోచిస్తుండగా, మహా మంత్రాది శక్తులు కలిగిన చెల్లు వంశానికి చెందిన యాదవ కులస్తులైన చెల్లు నాగభూషణ, చెల్లు గంగాల పాలకొండు అనే వారు గంగిరెద్దులాట ఆడుకుంటూ ఆ గ్రామానికి చేరుకున్నారు. చెల్లు వంశీయులకు బుడ్డారెడ్డి కంపు తొడుగు విషయం తెలియజేయగా, వారు అక్కడ ఒక మహా శక్తివంతమైన గంగమ్మ దేవత వెలిసి ఉందని తెలియజేశారు. అదే రోజు రాత్రి బుడ్డా రెడ్డికి కూడా కలలో గంగమ్మ దేవత కనిపించి నాపై గల కంపతొడుగు నుంచి ఒక్కొక్క కొమ్మను తొలగించండి,నేను మీకు ప్రత్యక్షమవుతానని అదే స్థలంలో నాకు గుడి నిర్మాణం చేపట్టాలని తెలిపినట్లు పురాణం. అదే గ్రామంలో శ్రీ అనంత వరదరాయులనే దేవతా మూర్తి వెలసి, బుడ్డా రెడ్డికి కలలో కనిపించి తాను గంగమ్మ దేవత శక్తి ముందు ఎదురు నిలవలేనని, కావున, ఎడ్ల బండి సాయంతో దిన్నెపాడు గ్రామానికి చేర్చవలసినదిగా చెప్పారు. బుడ్డారెడ్డి తన ఎద్దుల బండి సాయంతో ఆ ఉత్సవ విగ్రహ మూర్తిని దిన్నెపాడుకు తరలించినట్లు పూర్వీకుల సమాచారం. అనంతరం పేరం బుద్ధారెడ్డి గంగమ్మ దేవత కు గర్భగుడిని నిర్మించగా రాయరం రెడ్లు అసంపూర్తిగా ఉన్న గుడిని నిర్మించి పూర్తి చేశారు. గుడి నిర్మాణానంతరం గంగమ్మ దేవతకి బుడ్డారెడ్డి పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తుండగా వారి కుటుంబ సభ్యులు కొద్ది రోజుల్లోనే అనారోగ్యం పాలయ్యారు. దీంతో విచారం వ్యక్తం చేస్తున్న బుడ్డా రెడ్డికి కలలో గంగమ్మ దేవత ప్రత్యక్షమై నా ఉనికిని తెలియజేసిన చెల్లు వంశస్తులకు పూజాది బాధ్యతలు అప్పగించమని, ప్రతి ఏడాది మాఘమాసం శుద్ధ పాడ్యమి నాటి నుండి పాల్గున మాసం, శుద్ధ పాడ్యమివరకుజాతరకార్యక్రమాలునిర్వహించాల్సింది గా తెలియజేసినట్లు సమాచారం. గంగమ్మ దేవత ఆజ్ఞానుసారం బుడ్డారెడ్డి చెల్లు వంశస్తులను పిలిపించి పూజాది బాధ్యతలును అప్పగించి అప్పటినుండి జాతరను ప్రతి ఏడాది అంగరంగ వైభవంగా జరిపించడం ఆనవాయితీగా మారింది. 18వ శతాబ్దం చివరి కాలంలో కడపను పరిపాలిస్తున్న నవాబులు కూడా గంగమ్మ దేవత శక్తిని గ్రహించి నిత్యం పూజాది కార్యక్రమాలు నిర్వహించడానికి అర్చకులకు 34 ఎకరాల భూములను మాన్యంగా కేటాయించారు.

**గంగమ్మ జాతరకు వచ్చే మార్గాలు**

గంగమ్మ జాతర జరిగే ప్రాంతానికి భక్తులు




చేరుకోవడానికి రోడ్డు మార్గం ద్వారా మూడు రహదారుల్లో భక్తులు రావచ్చు. కడప నుంచి రామాపురం ద్వారా జాతరకు చేరుకోవచ్చు. రాయచోటి- కడప జాతీయ రహదారిలో ఉన్న చిట్లూరుకు పడమర వైపు నుండి జాతరకు చేరుకోవచ్చు. లక్కిరెడ్డిపల్లె - రాయచోటి మార్గంలోని మర్రిచెట్టు నుండి తూర్పు వైపున ఉండే రోడ్డునుండిజాతరకు చేరుకోవచ్చు. లక్కిరెడ్డిపల్లెలోని ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణం ఎదురుగా ఉన్న రోడ్డు నుండి గద్దగుండ్లరాచపల్లి,ఈడిగపల్లె, చౌటపల్లి మార్గాల ద్వారా గంగమ్మ జాతరకు భక్తులు చేరుకోవచ్చు.

**తిరుణాల కార్యక్రమాలు**

ఈనెల 17న మంగళవారం చాగలగుట్టపల్లె లో అమ్మవారి జాగారం. 18న బుధవారం నిండు తిరుణాల అమ్మవారికి సిద్దుల పూజ, శిడిమాను తిరగడం, సర్వదర్శనం, బోనాలు, చాందిని బండ్లు, అమ్మ వారి ఊరేగింపు జరుగును. 19న గురువారం మైల తిరుణాల ఊరేగింపుతో గంగ స్నానాలతో, అభిషేకముతో తిరుణాల ముగింపబడును.

**సాంస్కృతిక కార్యక్రమాలు**

18న రాత్రి చెక్కభజన, కోలాటం, ఆర్కెస్ట్రా, జబర్దస్త్ ప్రోగ్రాం వంటి కార్యక్రమాలు నిర్వహించబడతాయి. యావన్మంది భక్తులు అమ్మవారి ఉత్సవాలలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరుతున్నారు.

**భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం లిసోడి వెంకటేశ్వర్ల గంగమ్మ ఆలయ చైర్మన్ తెలిపారు**

ఈనెల 18, 19 న జరిగే శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ జాతర సందర్భంగా సామాన్య భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నాము. దాతల సహకారంతో భక్తులకు మంచినీళ్లు, మజ్జిగ ప్యాకెట్లు, నీళ్ల బాటిల్లు అందజేయడానికి ముందస్తు ఏర్పాట్లు చేపడుతున్నాము. మహిళలకు అదనపు స్నానపు గదులు,భక్తులకు మరుగుదొడ్లు ఏర్పాట్లు శరవేగంగా కొనసాగుతున్నాయి. జాతరలో ఎక్కడికక్కడ తాత్కాలిక రోడ్లను ఏర్పాటు చేసి భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తున్నాము. ఆలయ ప్రాకార మండపంతో పాటు గాలిగోపురం ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా రూపొందించేందుకు ప్రత్యేక అలంకరణ చేస్తున్నాము.

ఈ ఏడాది టోల్ గేట్లు వసూలు చేయకుండా జాతరకు వచ్చే దుకాణదారుల కు ఇబ్బందులు లేకుండా చేయగలిగాము.

**విఐపి పాసులను రద్దుచేసి రూ. 300 టికెట్లను తీసుకొచ్చాము . శ్రీనివాసులు ఆలయ ప్రత్యేక అధికారి తెలిపారు**

ఈ ఏడాది విఐపి పాసులను రద్దుచేసి వాటి స్థానంలో రూ.300 టికెట్ లను తీసుకొచ్చాము.రూ. 100 టికెట్ లతో పాటు రూ. 10 టికట్ లు, ఉచిత దర్శనాన్ని కూడా భక్తులకు కల్పించే ఏర్పాట్లు చేశాము. భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్ లను ఏర్పాటు చేసి చలువ పందిళ్ళను ఏర్పాటు చేయడం జరిగింది. రెండు రోజులపాటు దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేసే దిశగా చూస్తున్నాము. సామాన్య భక్తులకు సులభతరంగా అమ్మవారి దర్శనాన్ని కల్పించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.

# శంకర్‌పల్లి మున్సిపల్‌లో కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం పూర్తి

- చైర్మన్‌గా సాత ప్రవీణ్ కుమార్
- వైస్ చైర్మన్‌గా జూలకంటి శ్వేత పాండురంగారెడ్డి



**శంకర్ పల్లి,(జనసముద్రం ఫిబ్రవరి 16)**

శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన 15 మంది కౌన్సిలర్లు ఘనంగా ప్రమాణ స్వీకారం పూర్తి చేశారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు తమ పదవులకు సంబంధించిన ప్రమాణం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్‌గా సాత ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్‌గా జూలకంటి శ్వేత పాండురంగారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం వారు అధికారికంగా బాధ్యతలు చేపట్టి పట్టణ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ప్రజలునమ్మిగెలిపించిన బాధ్యతను నిలబెట్టుకుంటూ అందరికీ అందుబాటులో ఉంటామని వైస్ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కొత్త కౌన్సిలర్లు, చైర్మన్, వైస్ చైర్మన్‌లకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎంపీ కి కృతజ్ఞతలు తెలిపిన రైతులు




**తూర్పుగోదావరి/ సీతానగరం / ఫిబ్రవరి 16 / జనసముద్రం న్యూస్ :**

సీతానగరం మండలంలోని రైతులు సోమవారం రాజమహేంద్రవరంలోని ఎంపీ కార్యాలయంలో ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరిని కలిసి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. పొగాకు ఉత్పత్తులపై 18% జీఎస్టీని ఎత్తివేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడానికి ఎంపీ ఎంతగానో కృషి చేసినందుకుగాను, శాలువాతో సత్కరించి, నాగలిని బహుకరించి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే క్రమంలో సిగరెట్లపై కూడా జీఎస్టీని తగ్గించేలా కృషి చేయాలని రైతులు ఎంపీ పురందేశ్వరిని కోరారు.

ఈ కార్యక్రమంలో రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో జరుగుగా, సీతానగరం మండల టీడీపీ అధ్యక్షుడు గెద్దం తిమ్మారావు, ఓ. కృష్ణ చైతన్య, కే. సత్యనారాయణ,జి. రామారావు,వేగి శ్రీను, చిట్టూరి రంగారావు తదితర కుటమి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి విరాళం.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 16 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి సోమవారం పులపర్రు వాస్తవ్యులు ఎం. కృష్ణంరాజు కుటుంబ సభ్యులు రూ. 1,00,000/- అన్నదాన కార్యాలయంలో జమ చేశారు. దాతలకి దేవస్థానం సూపర్నెంట్ కిషోర్ విరాళం బ్రాండును అందజేశారు.



# నేటి నుండి మూడు రోజులు మూడు గ్రామాలకు విద్యుత్ అంతరాయం

**తూర్పుగోదావరి / సీతానగరం / ఫిబ్రవరి 16 / జనసముద్రం న్యూస్ :**

సీతానగరం మండలంలోని మూడు గ్రామాలకు నేటి నుండి మూడు రోజులపాటు విద్యుత్కు అంతరాయం కలగనున్నట్లు ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ జె పి బి నటరాజన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బొబ్బిలంక, ములకలంక మరియు రఘుదేవపురం గ్రామాలలో కొత్త విద్యుత్ లైన్ల నిర్మాణ పనుల కారణంగా విద్యుత్ ను ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. కావున గృహ, వాణిజ్య మరియు వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు ఈ మార్పును గమనించి సహకరించాలని నటరాజన్ కోరారు.

# హైందవ సేన నియోజకవర్గం కన్వీనర్ గా మలిశెట్టి గణేష్ నియామకం




**రాయచోటి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 16**

రాయచోటి నియోజకవర్గం హైందవ సేన నియామకాల్లో భాగంగా ధర్మ పరిరక్షణ కోసం.దేవాలయాల పునరుద్ధరణ, పురాతన దేవాలయాల జీర్ణోద్ధరణ , నిధుల ముఠాల నుంచి మన శిల్పాల రక్షణ కోసం రాయచోటి నియోజకవర్గం కన్వీనర్ గా మల్లిశెట్టి గణేశ్ ని కమిటీ పెద్దల ఆమోదంతో నియమితులయ్యారు

గణేష్ మాట్లాడుతూ హైందవ సంస్కృతి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని ధర్మ పరిరక్షణకై కృషి చేస్తానని నిరంతరాయంగా హైందవ సేనకు నా శక్తివంచన లేకుండా సమస్త అభివృద్ధికి తోడ్పడుతానని పేర్కొన్నారు

# శంకర్ పల్లి మున్సిపల్ 13వ వార్డు కౌన్సిలర్‌గా చాకలి అశోక్ ప్రమాణ స్వీకారం

**చేవెళ్ల, ఫిబ్రవరి 16:**

శంకర్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 13వ వార్డు నుంచి గెలుపొందిన చాకలి అశోక్ సోమవారం కౌన్సిలర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కమిషనర్ ఆయనకు ప్రమాణం చేయించి పదవీ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా చాకలి అశోక్ మాట్లాడుతూ, ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ 13వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తాగునీరు, డ్రైనేజ్, రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రాధాన్యం ఇస్తానని చెప్పారు. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుని వెంటనే పరిష్కారం చేసేలా పనిచేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొని అశోక్‌కు శుభాకాంక్షలు తెలిపారు. వార్డు అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారు.



# 1000 లీటర్ల మజ్జిగ పంపిణీ చేసిన వాసవి జాగృతి క్లబ్




**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి మండలం, ఫిబ్రవరి 16;**

పల్నాడు జిల్లా కారంపూడి మండలం ఒప్పిచెర్ల గ్రామ ధన మల్లయ్య స్వామి దేవాలయం వద్ద, వాసవి జాగృతి క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం 17 మంది దాతల సహకారంతో శివరాత్రి పండుగ సందర్భంగా వెయ్యి లీటర్ల మధ్య పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జాగృతి ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ భవిరిశెట్టి రామారావు, క్లబ్ అధ్యక్షులు కరాలపాటి ఆదినారాయణ తో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన ములుగు ప్రశాంత్ (దిలీప్) కుమార్

## జమ్మికుంట పట్టణాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా..







**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి 16 ఫిబ్రవరి**

కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం లో గల ప్రముఖ వ్యాపార కేంద్రమైన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ పోస్ట్ కు ఎట్టకేలకు మోక్షం లభించింది.
రాజకీయాలకు అతీతంగా హేమాహేమీలను ఢీ కొట్టి గెలుపొంది ప్రమాణ స్వీకారం చేసిన ములుగు ప్రశాంత్ కుమార్ అలియాస్ దిలీప్ ఎట్టకేలకు మున్సిపల్ చైర్మన్ పీఠం కైవసం చేసుకున్నారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ**

జమ్మికుంటపట్టణ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని, ఓటర్లకుఇచ్చినహామీలనునెరవేరుస్తానని అదేవిధంగా జమ్మికుంట పట్టణ, నగరవాసులకు, ప్రతి పౌరుడికి అందుబాటులో ఉంటూ సేవా దృక్పథంతో, బాధ్యతతో ముందుకు వెళతానని తెలిపారు.
జమ్మికుంట నగర పంచాయతీ సిబ్బంది సమస్యలను తన సమస్యగా భావించుకొని వీలైనంత పరిష్కరించే దిశగా అడుగులు వేస్తానని గుర్తు చేశారు.

# భద్రాచలం తహసిల్దార్ ఆఫీస్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం.



**జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 16**
**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు భద్రాచలం తాసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగినదని తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు అన్నారు.
సోమవారం నాడు తన చాంబర్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భద్రాచలం రెవెన్యూ పరిధిలోని ప్రజలు వివిధ సమస్యల కొరకు దరఖాస్తులు చేసుకున్నారని, ఇందులో ముఖ్యంగా గ్రామ పంచాయతీ, ఎలక్ట్రికల్, రెవిన్యూ శాఖకు సంబందించిన అర్జీలు (02) దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, వాటిని పరిశీలించి వీలైనంత తొందరగా సమస్యలు పరిస్కారం కొరకు ఆయా శాఖలకు పంపించడం జరిగిందని, రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కారం చేయడం జరిగిందని, ప్రజలు పెట్టుకున్న అర్జీలు పరిస్కారం దిశగా విచారణ జరిపి దరఖాస్తుదారినికి న్యాయం జరిగేలా చూస్తామని ఆయన అన్నారు.
ఇకనుండి ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వ శాఖలలో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా ప్రజావాణి ద్వారా పరిష్కరించుకోవాలని, మండల స్తాయి అధికారులు ప్రజావాణి యందు అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్, విద్యుత్ శాఖ మరియు ఐకెపి, వైద్య శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌లో మేయర్, డిప్యూటీ మేయర్ ఏకగ్రీవ ఎన్నిక

**- మేయర్‌గా మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్‌గా సిరిపురపు లలితా కుమారి ఎన్నిక**
**- గైర్హాజైన 8 మంది బిఆర్ఎస్ కార్పొరేటర్లు**

**జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 16**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఏలూరి**
**ఫిబ్రవరి 16 2026:**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం సర్వసభ్య సమావేశం జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ అధ్యక్షతన జరిగింది. మున్సిపల్ సాధారణ ఎన్నికల అనంతరం నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారం, మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల కార్యక్రమం నియమావళి ప్రకారం సమావేశానికి విచ్చేసిన జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ ఎన్నికైన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.
మొత్తం 60 డివిజన్లకు గాను ఎన్నికైన కార్పొరేటర్లు ప్రమాణ స్వీకారం చేశారు. సీపీఐ పార్టీకి చెందిన 22 మంది, కాంగ్రెస్ పార్టీకి చెందిన 22 మంది, బీజేపీకి చెందిన 1 మంది, సీపీఎం పార్టీకి చెందిన 1 మంది, స్వతంత్రంగా గెలుపొందిన 6 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. బీఆర్ఎస్ పార్టీకిచెందిన8మంది కార్పొరేటర్లు గైర్హాజరయ్యారు.
అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. దీనిలో భాగంగా 20వ డివిజన్‌కు చెందిన సీపీఐ కార్పొరేటర్ మూడ్ గణేష్ మేయర్‌గా, 8వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ కార్పొరేటర్ సిరిపురపు లలితా కుమారి డిప్యూటీ మేయర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా ప్రమాణం చేస్తున్న మూడ్ గణేష్



కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ గా ప్రమాణం చేస్తున్న సిరిపురపు లలితా కుమారి

ఎక్స్-అఫీషియో సభ్యులుగా సమావేశానికి హాజరైన స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డితమఓటుహక్కును వినియోగించుకున్నారు.

**ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ...**

కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో సమాన అభివృద్ధి సాధించేందుకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. పట్టణంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా పారదర్శక, బాధ్యతాయుత పాలన అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.
ఎక్స్-అఫీషియో సభ్యులు నూతనంగా ఎన్నికైన మేయర్, డిప్యూటీ మేయర్,కార్పొరేటర్లందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, కార్పొరేషన్ అభివృద్ధి కోసం సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు అమోయ్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన ఐడీఓసి కార్యాలయం నుండి వెబ్‌కాస్టింగ్ ద్వారా ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు.
ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించబడినట్లు అధికారులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మొట్టమొదటి మేయర్ గా ఎన్నికైన మూడు గణేష్ సుజాతనగర్ ప్రాంతానికి చెందిన వాడు కావడంతో సుజాతనగర్ ప్రాంతంలో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.

# 22వ డివిజన కార్పొరేటర్ గా పుష్పావతి రెడ్డి

**- 22వ డివిజన్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నా...**
**- 22 వ డివిజన్ కార్పొరేటర్ లింగం పుష్పవతి రెడ్డి**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:**
**ఏలూరి ఫిబ్రవరి 16,2026:**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 22వ డివిజన్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని 22వ డివిజన్ కార్పొరేటర్ లింగం పుష్పావతి రెడ్డి అన్నారు. సోమవారం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన నూతన కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారోత్సవంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 22వ డివిజన్ ప్రజలు నన్ను నమ్మకంతో ఎన్నుకున్నందుకు ఆ డివిజన్ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని అన్నారు.
నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని తెలిపారు.
కార్యక్రమంలో పలువురు నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో 22 వ డివిజన్ కార్పొరేటర్ గా ప్రమాణం చేస్తున్న లింగం పుష్పావతి రెడ్డి.




# ఆర్‌టీఐకి జవాబు లేదంటే దాచాల్సింది ఏమిటి..?

**- సమాచారం ఇవ్వడంలో ఆలస్యం ఎందుకు?**
**- ప్రవేట్ పాఠశాలల అనుమతులలో ఏమైనా అక్రమాలున్నాయా?**
**- అన్ని పాఠశాలలో చట్టబద్ధంగా నడుస్తుంటే సమాచారం ఇవ్వడంలో అభ్యంతరం ఏమిటి?**
**- పై అధికారుల దృష్టికి ఈ విషయం వెళ్లిన స్పందన ఎందుకు లేదు.**
**- ప్రైవేట్ పాఠశాలలకు వత్తాసు పలికే ధోరణి ఉంటే ప్రభుత్వ పాఠశాలలు ఎలా అభివృద్ధి చెందుతాయి.**
**- అయితే ఇంత స్పష్టమైన నిబంధనలున్నా అమలు ఎందుకు జరగడం లేదనే ప్రశ్న తలెత్తుతోంది.**
**- శంకర్ పల్లి విద్యాశాఖలో పారదర్శకతపై తీవ్ర అనుమానాలు.**

**శంకర్‌పల్లి,(జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 16)**

సమాచారం ఇవ్వాల్సిన చట్టం ఉన్నా, సమాచారం రాకపోతే ప్రజలు ఎవరిని నమ్మాలి? ఇదే ప్రశ్న ఇప్పుడు శంకర్ పల్లి మండలంలో ఘోషిస్తోంది. సమాచార హక్కు చట్టం, 2005 కేవలం పుస్తకాలకే పరిమితమైందా? లేక కార్యాలయాల ద్వారాల వద్దే ఆగిపోయిందా?అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**అభ్యర్థన బదిలీ మౌనం!**

శంకర్‌పల్లి మండల మున్సిపల్ పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల అనుమతులు, గుర్తింపులు, నిబంధనల అనుసరణపై పూర్తి వివరాలు ఇవ్వాలని కోరుతూ 2025 జనవరి 16న ఆర్‌టీఐ దరఖాస్తు సమర్పించబడింది. జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం 2025 ఫిబ్రవరి 10న ఆ అభ్యర్థనను డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ద్వారా మండల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, శంకర్ పల్లి వారికి సెక్షన్ 6(3) ప్రకారం బదిలీ చేసినట్లు లిఖితపూర్వకంగా స్పష్టం చేసింది.
అయితే ఒక సంవత్సరం గడిచినా సమాధానం ఇవ్వకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. అధికార యంత్రాంగం స్పందించకపోవడం వెనుక ఉద్దేశ్యం ఏమిటి? అన్న చర్చలు సాగుతున్నాయి.

**చట్టం ఏమంటోంది?**

ఆర్‌టీఐ చట్టం ప్రకారం 30 రోజులలోపు సమాచారం ఇవ్వాల్సిందే. సమాధానం రాకపోతే అది దీమెడ్ రిఫసల్ గా పరిగణించబడుతుంది. సంబంధిత అధికారిపై రోజుకు రూ.250 చొప్పున, గరిష్టంగా రూ.25,000 వరకు జరిమానా విధించే అధికారం సమాచార కమిషన్‌కు ఉంది. అయితే ఇంత స్పష్టమైన నిబంధనలున్నా అమలు ఎందుకు జరగడం లేదనే ప్రశ్న తలెత్తుతోంది.




డీఈవో ఎంఈఓ ఫోటో

**ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి...**


సమాచారం ఇవ్వడంలో ఆలస్యం ఎందుకు? ప్రైవేట్ పాఠశాలలఅనుమతులలోఏవైనాఅక్రమాలున్నాయా? అన్ని పాఠశాలలు చట్టబద్ధంగా నడుస్తుంటే సమాచారం ఇవ్వడంలో అభ్యంతరం ఏమిటి. పై అధికారుల దృష్టికి విషయం వెళ్లినా స్పందన ఎందుకు లేదు, ఆర్‌టీఐ దరఖాస్తుదారుడు దమ్మన్నగారి శివ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, సమాచారం ఇవ్వకపోవడంపై తెలంగాణ స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషన్ ను 2025 నవంబర్ 04న ఆశ్రయించనున్నట్లు తెలిపారు. పారదర్శకతకు కట్టుబడి ఉన్నామని చెప్పే విద్యాశాఖ అధికారులు జవాబు ఇవ్వడంలో ఎందుకు వెనుకడుగు వేస్తున్నారని ఆయన ప్రశ్నించారు.

**రాజకీయ పరంగా వేడెక్కుతున్న వ్యవహారం...**


ప్రభుత్వం పారదర్శక పాలన, అవినీతి రహిత వ్యవస్థ అంటూ ప్రచారం చేస్తుండగా, స్థానిక స్థాయిలో ఈ విధమైన మౌనం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం నినాదాలు వినిపిస్తున్న వేళ, ప్రైవేట్ పాఠశాలల వ్యవహారాలలో స్పష్టత లేకపోవడం ప్రభుత్వ ప్రతిష్టపైనే ప్రశ్నార్థకంగా మారింది. ప్రైవేట్ పాఠశాలలకు వత్తాసు పలికే ధోరణి ఉంటే ప్రభుత్వ పాఠశాలలు ఎలా అభివృద్ధి చెందుతాయి? అని దరఖాస్తుదారుడు ప్రశ్నించారు. సంబంధిత ఎంఈఓ అక్బర్‌పై ఉన్నతాధికారులు వెంటనే విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



ఆర్టిఐ కింద కలెక్టర్ కి 2025 జనవరి 16 నాడు పంపించడం జరిగింది.



డీఈఓ నుంచి ఎంఈఓకి ఆర్డర్ కాపీ



సమాచార కమిషన్ గారికి ఫిర్యాదు లెటర్

**పారదర్శకతే ప్రజాస్వామ్య బలం...**

సమాచారం దాచిపెట్టడం అనుమానాలకు దారి తీస్తుంది. సమాధానం ఇవ్వడం బాధ్యత, దాచడం తప్పుఅనేభావన సామాజిక వర్గాల్లో వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిజానిజాలు ప్రజలకువెల్లడిస్తారా?లేక మౌనం కొనసాగుతుందా? అన్నది చూడాలి. ఆర్‌టీఐకి సమాధానం వస్తుందా? లేక ప్రజల సందేహాలు మరింత ముదురుతాయా? శంకర్ పల్లి విద్యాశాఖపై చూపులు నిలిచిపోయాయి.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram